302688

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS



ఆంధ్రపత్రిక

Regd H. No. 506 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO సంపుటం 53, సంచిక 353



విజయవాడ గురువారం 30-3-1967 THE ANDHRA PATRIKA 6 పుటలు; 12 పైసలు

డి. ఏ. పెంపులో సహాయానికై ఆంధ్ర విజ్ఞప్తికి కేంద్రం నిరాకరణ

రాజ్యసభలో మొరార్జీ స్పష్టప్రకటన

కేంద్ర డి. ఏ. సవరణ సమస్య కూడా ఇప్పట్లో లేదని ఉప ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, మార్చి 29.

తమ ఉద్యోగులకు కరవుభత్యాన్ని హెచ్చింపించిందువల్ల కిల్గిన అదనపు వ్యయాన్ని భరించడంలో సం ప్రభుత్వంలో ఆర్థిక సహాయాన్ని అందజేయ లంటూ ఆంధ్ర ప్రదేశ్, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు చేసిన అభ్యర్థనలను కేంద్రప్రభుత్వం పాటించజాలదని ఉపప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు రాజ్యసభలో స్పష్టంచేశారు.

శ్రీ ఎస్.ఎల్.ఎం. స్వామి అడిగిన ప్రశ్నకు శ్రీ దేశాయ్ సమాధానమిస్తూ, కరవుభత్యం విషయంలో ఒకే విధమైన అఖిలభారత విధానం ఉండాలని పెక్కు రాష్ట్రాల ముఖ్యమంత్రులుసూచించారన్నారు. తమ ఉద్యోగులకు కరవుభత్యాని పెంచడంవల్ల కలిగిన అదనపు వ్యయాన్ని భరించడంకోసం సహాయం చేయాలని వారిలో చాలామంది కేంద్రాన్ని కోరారనికూడా ఆయన చెప్పారు.

అయితే రాష్ట్రప్రభుత్వోద్యోగుల డి.ఏ. ను కేంద్రప్రభుత్వోద్యోగుల డి.ఏ.లో సమానం చేయడంలో కేంద్రం చొరవను తీసుకోవాలని మాత్రం ఎవరూ నిర్దిష్టంగా సూచన చేయలేదనారు.

శ్రీ డి. తెంగారీ ప్రభృతులు అడిగిన ప్రశ్నకు శ్రీ మొరార్జీ దేశాయ్ వ్రాతపూర్వకంగా సమాధానమిస్తూ, గజేంద్రగడ్కర్ సంఘం నివేదిక ఇంకా అందనందువల్ల దాని ప్రతిపదికగా డి. ఏ. ను సవరించే సమస్య ఇప్పుడు ఉత్పన్నంకాబడలేదన్నారు.

కేంద్రప్రభుత్వోద్యోగుల డి.ఏ. సవరించబడిన 1966 ఆగస్టునుంచి అఖిలభారత శ్రామిక వర్గం జీవనవ్యయ సూచిక ఇలా ఉన్నదన్నారు. ఆగస్టు 177—50, సెప్టెంబర్ 179—08, అక్టోబర్ 180—75, నవంబరు 182—50, డిసెంబరు 184—50, జనవరి (1967) 186—50.

—:o:—

ఢిల్లీలో యువతుల అపహరణ

న్యూఢిల్లీ, మార్చి 29 : గత మూడు నెలలో ఢిల్లీలోని వివిధ ప్రాంతాలనుంచి అపహరించబడిన బాలిక, స్త్రీల ఆచూకీని తీయడానికి ఢిల్లీ పోలీసులు తీవ్రంగా కృషి చేస్తున్నారని దేశీయాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

పలువురు వ్యక్తులు చేసిన విజ్ఞప్తులను పురస్కరించుకొని ఈ వ్యవహారాన్ని గురించి సమగ్రంగా పరిశీలించవలసిందిగా ప్రధాన మంత్రి దేశీయాంగ శాఖను కోరారని, తాను స్వయంగా బ్యాన్సు పురోగతిని గురించి ఢిల్లీ పోలీసులనుంచి తెలుసుకుంటునా నని ఆయన చెప్పారు.

శ్రీ మధులిమ యే ప్రభృతులు ప్రతిపాదించిన సాధారణ తీర్మానానికి శ్రీ చవాన్ జవాబిస్తూ, జనవరి, ఫిబ్రవరి, మార్చి (25వ తేదీ వరకు) నెలల్లో 54 మంది బాలికలను స్త్రీలను అపహరించడం జరిగిందన్నారు. [illegible] 41 మంది దొరికారని, మిగిలిన వారికోసంఢిల్లీ పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారని ఆయన తెలిపారు.

ఎన్నికలలో విదేశ నిధుల వినియోగంపై దర్యాప్తు

కేంద్ర నేరపరిశోధన సంస్థకు ఉత్తర్వు : లోక్‌సభలో శ్రీ చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 29.

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో విదేశ వర్గాలద్వారా డబ్బు ముమ్మరంగా వినియోగించబడుటట్లు వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరపవలసిందిగా ప్రభుత్వం కేంద్ర నేర పరిశోధనసంస్థకు ఉత్తర్వులు పంపినదని నేడు లోక్‌సభలో దేశీయాంగమంత్రి శ్రీ వై బి చవాన్ తెలియజేశారు.

ప్రొఫెసర్ హిరేన్‌ముఖర్జీ (మితవాద కమ్యూనిస్టు) అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ అమెరికాకు చెందిన పి.ఎల్. 480 పథకం నిధులుకూడా ఈ దర్యాప్తు క్రిందకు రాగలవని చెప్పారు.

ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయంవారు పి.ఎల్. 480 నిధులను ఎన్నికలలో వినియోగించడంపై అనేకమంది సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు.

కొంతమంది ప్రతిపక్ష సభ్యులు, ఎన్నికల కోసం పి.ఎల్. 480 నిధులను స్వీకరించిన రాజకీయ పార్టీల పేరు వెల్లడించాలని కోరారు.

మనదేశంలో అమెరికా సామ్రాజ్యవాదాన్ని పటిష్ఠంచేయడానికి అమెరికా ఇక్కడ పి.ఎల్. 480 నిధులు వినియోగిస్తున్నదని ఒక సభ్యుడు అన్నారు. ఎన్నికలలో నెగ్గడానికి ఈ నిధులలో కొంత భాగం కాంగ్రెసుపార్టికి బదలాయించారని మరొక సభ్యుడు ఆరోపించారు.

ఏ పార్టీపైనా లేదా ఏ గ్రూపుమీదా ఆరోపణలు చేయవద్దని శ్రీ చవాన్, సభ్యులకు విజ్ఞప్తిచేశారు. అన్ని రాజకీయ పక్షాలవారు ఇటువంటి ఆరోపణలు చేయడం అనుచితమని, కాంగ్రెసుపార్టికూడా ఇతర పార్టీలపై ఇటువంటి ఆరోపణలే చేయగలదని మంత్రి చెప్పారు.

1966 సెప్టెంబరు నాటికి 41.54 కోట్ల రూపాయలవరకు గల పి.ఎల్. 480 నిధులను ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయంవారు ఏ విధంగా వినియోగించారో వివరాలు తెలుసుకునేందుకు, అమెరికా ప్రభుత్వంతో సంప్రదించారా అని ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ ప్రశ్నించారు.

శ్రీ చవాన్ సమాధానమిస్తూ పి.ఎల్. 480 నిధులు ఏ రూపంలో వినియోగించబడినదీ తమ మంత్రిత్వశాఖ ఇప్పటికప్పుడే చెప్పగల స్థితిలో లేదని ఆర్థికమంత్రిత్వశాఖవారు ఈ విషయాన్ని పరిశీలించవలసి ఉన్నదని చెప్పారు.

ఎన్నికలలో ఏ విదేశానికి చెందిన డబ్బునైనా వినియోగించడమనేది ఒక ప్రశ్నేనని, దీన్ని కేంద్ర నేర పరిశోధన సంస్థ పరిశీలించకపోతేనే మంత్రి ప్రకటించారు.

శ్రీ వి. కె. కృష్ణమేనన్ పోటీచేసిన బొంబాయి ఈశాన్య లోక్‌సభ నియోజకవర్గం ఎన్నికల సందర్భంలో పి.ఎల్.480 నిధులు వినియోగించబడినవని సమైక్య రిపబ్లిక్‌లోని ఒక దినపత్రిక 'అల్‌గాయ్ హువురియా' ప్రకటించిన వార్తను హిరేన్‌ముఖర్జీ, మంత్రి దృష్టికి తెచ్చారు.

తాను ఆ వార్తను చూడలేదని శ్రీ చవాన్ సమాధానమిచ్చారు.

పి.ఎల్.480 నిధులు ఏ విధంగా వినియోగించబడుతున్నదీ, ఆ నిధులు స్వీకరించిన దేశం (భారత్) దర్యాప్తు జరపడానికి వీలు లేనిదిగా బద్ధంగం ఉన్నదా అని శ్రీ ఇంద్రజిత్‌గుప్తా ప్రశ్నించారు.

ఈ ప్రశ్నకు తరువాత ముందుగా నోటీసు కావాలని మంత్రి బదులు చెప్పారు.

పి.ఎల్. 480 నిధులు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజనంటి అనేకమంది కాంగ్రెసు నాయకులను వోడించేందుకుకూడా ఈ నిధులను వినియోగించారన్న వార్తలు వచ్చినవని, తీవ్రమైన ఆరోపణలు ఉన్నప్పటికీ ప్రభుత్వమువారు దర్యాప్తును సాధ్యమైనంత త్వరలో పూర్తిచేస్తారా అని శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ప్రశ్నించారు.

దర్యాప్తు త్వరగా పూర్తి కావడానికి సర్వ విధాలా కృషిచేయగలమని శ్రీ చవాన్ చెప్పారు.

శ్రీ బందోద్కర్ ఎన్నిక

పాంజి, మార్చి 29 : గోవా మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి. బి. బందోద్కర్ మార్మాగావ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నిన్నటిరోజున జరిగిన ఎన్నికలలో ఎన్నికైనారు.

సాధ్యమైతే నిత్యావసర వస్తువుల ధరల స్తంభన

రాజ్యసభలో ఉపప్రధాని దేశాయ్ సూచన

న్యూఢిల్లీ, మార్చి 29.

"నిత్యావసర వస్తువుల ధరలను స్తంభింపజేయటం సాధ్యమైన విషయమే అయితే ప్రభుత్వం తప్పక కూడా ఆ చర్య తీసుకుంటుంది" అని ఉపప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

రూపాయి మారకం విలువ తగ్గింపు దరి విలానిత్యావసరవస్తువుల ధరలలోజరోజుకు పెరిగిపోతూండటంవల్ల, వాటి ధరలను స్తంభింపజేసే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుందా ? అని శ్రీ వి. హన్ ధారియా అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ దేశాయ్ ఈ ప్రకటన చేశారు.

శ్రీ భూపేష్‌గుప్త అడిగిన మరొకప్రశ్నకు శ్రీ దేశాయ్ ప్రత్యుత్తరమిస్తూ, రూపాయి మారకం విలువ తగ్గింపువల్ల కలిగిన ప్రమాదాలను నివారించేందుకు, రూపాయి విలువ పెంచే ప్రతిపాదన పరిశీలనలో లేదన్నారు.

కార్మికవర్గం వాడకందారుల ధరలసూచికలో కనిపించిన పెరుగుదలదృష్ట్యా, కేంద్రప్రభుత్వోద్యోగుల కరువుభత్యం మళ్లీ పెంచనున్నారా ? అని శ్రీ పి. కె. కుమరన్ అడిగిన మరొక ప్రశ్నకు శ్రీ దేశాయ్ సమాధానం చెబుతూ, ఆ విషయం పరిశీలనలో లేదన్నారు.

ధరలను తగ్గించేందుకు ప్రభుత్వం కొన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందేమో తెలుసుకోగోరుతున్నామంటూ శ్రీయుతులు భూపేష్‌గుప్త, డి. తెంగారీ అడిగిన ప్రశ్నలకు ఆర్థికమంత్రి సమాధానం చెబుతూ, ఈ చర్యలు పరిశీలనలో ఉన్నవనీ, అవి తుదిరూపాన్ని సంతరించుకున్నప్పుడు, నిర్ణయం తీసుకోనటం జరుగుతుందనీ అన్నారు.

—:o:—

న్యూఢిల్లీ, మార్చి 29 : ఆహారధాన్యాల సేకరణవిధానం విషయంలో జాతీయ స్థాయిలో ఏకగ్రీవాభిప్రాయం లేకపోవడంవల్లనే ఆహార సంస్థతన కార్యకలాపాలను విస్తరించలేకపోతున్నదని సంస్థ అధ్యక్షుడు శ్రీ కె.టి. చాందే యు.ఎస్.ఐ.కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఉపసభాపతిగా వెంకటేశనాయుకే ఎన్నిక

కాంగ్రెస్‌అభ్యర్థికి 158ఓట్లురాగా ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీమతి ఈశ్వరీబాయ్‌కి 72 ఓట్లు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, మార్చి 29 :

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతిగా ఎన్నికయిన సభ్యుడు శ్రీ వాసు దేవ కృష్ణాజీనాయక్ శాసనసభ ఉపసభాపతిగా తిరిగి నేడు 86 ఓట్ల మెజారిటీతో ఎన్నికయ్యారు.

శ్రీ కృష్ణాజీనాయక్‌కు 158 ఓట్లు రాగా ప్రతిపక్షాల అభ్యర్థి అయిన శ్రీమతి ఈశ్వరీబాయ్‌కు 72 ఓట్లు వచ్చాయి. చెల్లని అయిదు ఓట్లతోసహా మొత్తము 235 ఓట్లు పోలయ్యాయి.

శాసనసభా ఉపసభాపతి పదవికి ఎన్నిక జరగడం ఆంధ్రప్రదేశ్ శాసనసభా చరిత్రలో ఇదే మొదటిసారి.

సభాపతి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి శ్రీనాయక్‌ను అభినందిస్తూ, ప్రసంగించారు. శ్రీ నాయక్ పేరును డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీ నరసయ్య ప్రతిపాదించగా శ్రీమతి జె. కుముదినీదేవి బలపరిచారు. శ్రీ నాయక్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ వచ్చిన మరొక నామినేషన్‌ను శ్రీ ఎస్. గణేశ్వరరావు ప్రతిపాదించగా శ్రీ ఎం.ఆర్. అప్పారావు బలపరిచారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ పేరును జనకాంగ్రెసు ఉపనాయకుడు శ్రీ బి. రత్న సభాపతి ప్రతిపాదించగా ఎస్.ఎస్.పి. సభ్యుడు శ్రీ బద్రీవిశాల్‌పిట్టీ బలపరిచారు.

శ్రీ నాయక్ తన నామాన్నాన్నముగించిన వెంటనే శ్రీ స్వర్ణవేమయ్య లేచి సభా నిబంధనల ప్రకారము సభాపతి, ఉపసభాపతి పదవులకు ఎన్నికలనేవి ఒక తరహాకు చెందినవనుటం దువల్ల సభాపతి ఎన్నిక సమయంలో చేసిన విధంగా ఇప్పుడుకూడా సభను వాయిదా వేయాలంటూ "పాయింట్ ఆఫ్ ఆర్డర్"ను తెచ్చారు. ఉపసభాపతి ఎన్నిక విషయంలోకూడా పైసాంప్రదాయాన్ని అనుసరించాలని ఆయన కోరారు.

దానిపై శ్రీ బి.వి. సుబ్బారెడ్డి సమాధానమిస్తూ రెండు ఎన్నికలూ ఒకేతరహాకు చెందినవికావన్నారు. సభాపతి ఎన్నిక తర్వాత చర్చలో పాల్గొనకూడదని, ఏపార్టీలోనూ కలవకూడదని, కాగా ఉపసభాపతి ఏ పార్టీలోనైనా సభ్యుడు కావచ్చునని చర్చలోపాల్గొనవచ్చునని ఆయన చెప్పారు.

ఉపసభాపతి ఎన్నికతర్వాత సభనువాయిదా వేసే సంప్రదాయం ఉన్నట్లుతనకు తెలియదన్నారు.

రాజ్యాంగం సౌలభ్యానికి పరీక్ష

శ్రీ సుబ్బారావు ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 29: వివిధ రాష్ట్రాలలో వివిధ రాజకీయ పక్షాలు అధికారంలోకి రావడంవల్ల రాజ్యాంగం మార్పులకు ఎంత వరకు అనువుగా ఉన్నదన్న విషయం తేలుతుందని అందుచేత రాజ్యాంగం నిర్వహణలో దేశంలోని హైకోర్టులకు ప్రముఖపాత్ర ఉన్నదని భారతప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. సుబ్బారావు నిన్న చెప్పారు.

తిరువాన్కూరు భవనములో ఢిల్లీహైకోర్టు కొత్త కార్యాలయానికి శ్రీ సుబ్బారావు ప్రారంభోత్సవం చేస్తూ, ప్రజాస్వామ్య సంస్థల అభివృద్ధిలో మనం రెండవ దశలోనికి ప్రవేశించామన్నారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ కేంద్ర దేశీయాంగమంత్రి శ్రీ చవాన్, ప్రభృతులు ఈ సభకు హాజరయ్యారు.

హైకోర్టులు అనేవి రెండు వర్గాలమధ్య వివాదాలను తేల్చేదేకాకుండా, సమాజానికి అదితూనికవంటిదని శ్రీ సుబ్బారావు అన్నారు.

ఎ.సి.తో ముఖ్యమంత్రి సమాలోచనలు

ఏప్రిల్ మొదటివారంలో మంత్రివర్గ విస్తరణ సంభవం కాగల సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, మార్చి 29:

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ ఏప్రిల్ మొదటి వారంలో సంభవమని తెలుస్తోంది.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఏప్రిల్ 5వ తేదీన మద్రాసులో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజును కలుసుకుంటారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నిన్న రాత్రి ఒక స్నేహితుని బసలో సమావేశమై ఒకగంటసేపు సుహృద్భావ వాతావరణంలో సమాలోచనలు సాగించారు.

ఇప్పుడు మంత్రివర్గంలో 13 మంది మంత్రులున్నారు.

తెలంగాణా ప్రాంతీయసంఘ అధ్యక్ష పదవికి శ్రీ జె. చొక్కారావు పేరు వినిపిస్తోంది.

రాజమండ్రిలో బియ్యం కొరత

అసెంబ్లీలో ప్రస్తావన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 29 : రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా సమృద్ధిగా బియ్యం లభించకపోయినట్లయితే ప్రభుత్వం అలాంటి ప్రాంతాలన్నింటికీ బియ్యాన్ని సరఫరా చేయగలదని పౌరసరఫరాలు, రెవిన్యూశాఖామంత్రి శ్రీ వి. బి. రాజు నేడు శాసనసభలో ప్రకటించారు.

తూర్పుగోదావరి జిల్లానుంచి విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు బియ్యం ఎగుమతిని గురించి, ఫలితంగా రాజమండ్రిలో బియ్యంకొరత ఏర్పడడాన్ని గురించి శ్రీ సి.హెచ్. ప్రభాకరచౌదరి అడిగిన సవధాన ప్రశ్నకు శ్రీ రాజు సమాధానమిస్తూ, ధాన్యం ఉత్పత్తిలో తూర్పుగోదావరి జిల్లా మిగులుజిల్లా అయినందువల్ల ఈ మూడు జిల్లాలను ఒకే ఆహారమండలంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

తూర్పుగోదావరిజిల్లాలో 1966—67 లో లభ్యం కాగల 1—25 లక్షల టన్నుల అదనపు బియ్యాన్ని విశాఖజిల్లాకు స్వేచ్ఛగా ఎగుమతి చేసుకోవచ్చు నన్నారు.

తూర్పు గోదావరిజిల్లానుంచి ఎక్కువ మొత్తంలో విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు బియ్యం ఎగుమతి అయిన విషయం ప్రభుత్వానికి తెలుసునని శ్రీ రాజు చెప్పారు. ఈ కారణంచేతనే నిర్ణయించిన కోటామేరకు ప్రభుత్వానికి బియ్యం సమ్మయి చేయడానికి తూర్పుగోదావరిజిల్లా మిల్లర్లు తమ అశక్తతను వ్యక్తం చేశారన్నారు.

అయితే తూర్పుగోదావరిజిల్లాలో ఏ ప్రాంతమైనా బియ్యానికి కటకటపడుతుందన్న విషయాన్ని ఆయన నిరాకరించారు.

—:o:—

మద్యనిషేధంపై ప్రభుత్వం కొత్త విధానం

వావిలాల అభ్యంతరం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 29 : ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న శాసనసభలో తాత్కాలిక బడ్జెట్‌పై జరిగిన చర్చకు సమాధానమిస్తూ కొత్త మద్య నిషేధం విధానాన్ని ప్రకటించిన విషయాన్ని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేడు శాసనసభలో ప్రస్తావించారు.

శాసనసభ సమావేశంలో వున్నప్పుడు విధాన నిర్ణయాలన్నింటిని ముందు శాసనసభలో ప్రకటించి, ఆ తర్వాత ఇతరత్రా ప్రకటించడం సంప్రదాయమని శ్రీ గోపాలకృష్ణయ్య అన్నారు. ముఖ్యమంత్రి మద్య నిషేధంపై ప్రభుత్వం కొత్త విధానాన్ని మండలిలో వెల్లడించడంద్వారా సంప్రదాయాన్ని ఉల్లంఘించారని, దీనిపై సభాపతితన తీర్పును యివ్వాలని ఆయన కోరారు.

ఈ వ్యవహారాన్ని అందరినీ తాను పరిశీలించగలనని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అన్నారు.

కలకత్తాలో ఉద్రిక్తస్థితి

రక్షణకు సైన్యం రాక

కలకత్తా, మార్చి 29 :

కలకత్తా నగరంలోని ఉత్తర, మధ్యప్రాంతాలలో నేడు పరిస్థితి ఆధ్వాన్నమైనందున శాంతి, భద్రతలు కాపాడటంలో పౌర అధికారులకు సహాయపడేందుకు సైన్యాన్ని రప్పించారు

సూర్యోదయం కోరిన వెంటనే మూడు సైనిక పటాలాలు నగరంలోకి ప్రవేశించాయి.

హారిసన్ రోడ్‌లోను, కాలేజి వీధిలోను ఒక సైనిక పటాలం గస్తీచర్యలు సాగిస్తున్నది. నేటి ఉదయం ఈ ప్రాంతంలోనే కొట్లాటల ప్రారంభమైనాయి. మరొక పటాలాన్ని సీల్దా—హారిసన్ రోడ్డు క్రాసింగ్‌లో నియమించారు. కాలేజి వీధిలోని కొట్లాటలు ఈ ప్రాంతానికి విస్తరించాయి. మూడవ పటాలాన్ని ఉత్తర కలకత్తాలోని బాగ్మారి ప్రాంతంలో నియమించారు. ఇక్కడ గత సోమవారం రాత్రి సంఘర్షణలు జరిగాయి.

మధ్యకలకత్తాలో కాలేజివీధి, హారిసన్ రోడ్డు కలసే కూడలివద్ద సెచ్చరిల్లిన మూకలను చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జి, బాష్పవాయువు ప్రయోగించారు. ఈ కవాతు వద్ద పూరేగింపు జరుపుతున్న ఒక వర్గానికి, స్థానికంగావున్న మరొకవర్గానికి మధ్య సంఘర్షణ చెలరేగింది.

బాగ్మారివద్ద గత సోమవారంరాత్రి జరిగిన సంఘటనలకు నిరసనగా బుర్రాబజార్ (మధ్య కలకత్తా) నుంచి బాగ్మారికి నల్లజండాలు, బ్యానర్లతో నేటి ఉదయం పూరేగింపు బయలుదేరింది.

కొట్లాట జరిగిన ప్రాంతానికి పోలీసు ప్రధాన కార్యాలయంనుంచి అదనపు దళాలు తరలించారు.

నేడు మధ్యాహ్నం 12 గంటలు దాటిన తర్వాత కొట్లాటలకుదిగిన మూకలు శోభన పొరుగు బస్సులు, కార్లపై దాడిచేయడం ప్రారంభించడంతో పరిస్థితి మరింతగా విషమించింది. పెక్కు కార్లకు, ట్రక్కులకు నిప్పు పెట్టారు. అప్పుడు పోలీసులు అదుపు తప్పిన మూకలను చెదరగొట్టేందుకు కాల్పుల జరిపారు. కాల్పులలో ఎవరైనా గాయపడినదీ లేనిదీ వెంటనే సమాచారం రాలేదు.

హారిసన్‌రోడ్, కాలేజివీధి ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి కొనసాగుతున్నది.

మద్రాసు రాష్ట్రంలో మద్యనిషేధం

రద్దు చేసేయరట

మద్రాసు, మార్చి 29 : రాష్ట్ర ప్రభుత్వం మద్యనిషేధం రద్దు చేయదలచలేదని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై నేడు రాష్ట్ర అసెంబ్లీలో ఒక ప్రశ్నకు జవాబుగా స్పష్టం చేశారు.

విశాఖ నౌకా నిర్మాణ కేంద్రం దుస్థితి

కేంద్ర కమిటీ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 29 :

విశాఖపట్నంలోని హిందుస్థాన్ నౌకానిర్మాణ కేంద్రం నిర్వహణ సంతృప్తికరంగా లేదని ప్రభుత్వరంగం సంస్థల పరిశీలక సంఘం తన తాజానివేదికలో తెలియజేసింది

ఈ కమిటీ అందజేసిన 37వ నివేదికను నేడు లోక్‌సభముందు వుంచారు.

విశాఖ నౌకా నిర్మాణ కేంద్రంలో వివిధ స్థాయిలలో అధికారులపర్యవేక్షణ సక్రమంగా లేనందువల్ల అందుబాటులో వున్న వనరులు పూర్తిగా వినియోగించబడటం లేదని ఈ కమిటీ అభిప్రాయ పడింది.

నౌకా నిర్మాణకేంద్రం నిర్వహణ బలహీనంగా వున్నదనీ, వచ్చిన ఆర్డర్లను త్వరగా అమలుపరచి వాటిని విడుదల చేసేందుకు ఉన్నతస్థానాలలోవున్న అధికారులు సమర్థత ఆసక్తిని తగు పాలని, కృతనిశ్చయంతో పని చేయవలసి వున్నదని ఈ నివేదికలో పేర్కొన్నారు.

మూడవ ప్రణాళికలో విశాఖ షిప్‌యార్డ్ అభివృద్ధి కార్యక్రమాలకు 279.7 లక్షల రూపాయలు కేటాయించబడగా, ఈ మొత్తంలో 29 లక్షలు మాత్రమే ఖర్చు చేయబడినవని నివేదికలో తెలిపారు.

అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ఎప్పటికప్పుడు నివేదిలో అందజేయబడే విధంగా ప్రభుత్వం వెంటనే తగుచర్యలు తీసికొనాలని, ఈ నౌకా నిర్మాణ కేంద్రంపై ప్రభుత్వం మరింత అజమాయిషీని కలిగి వుండాలని ఈ కమిటీ సూచించింది.

అవసరమైన సామాగ్రి సంతృప్తికరంగా సమకూర్చడంలేదని నౌకా నిర్మాణకేంద్రం అధికారులు పేర్కొనగా, ఇదే విజయమైతే వస్తువుల సరఫరాకు సంబంధించిన చర్యలు ప్రభుత్వం ఎందుకు తీసుకొనలేదో ఆశ్చర్యపడవలసివస్తుందని, పైగా సీప్యార్డు పరిస్థితి మెరుగుపడటంపోయి, అదేటి కాయేడు దిగజారిపోతున్నదనికూడా ఈ కమిటీ తన నివేదికలో వివరించింది.

—:o:—

సీసా 30 పైసలకు అమ్ముతారు.

మామూలుగా జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరపకుండా పశుపోషణశాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి వితీపురంలను విల్కీ బార్‌కి ఆహ్వానించి వారితోపాటు పాలను సేవించారు.

శాసనసభ ఆవరణలో పాలపానీయశాల

హైదరాబాద్, మార్చి 29 : రాష్ట్ర శాసనసభ ఆవరణలో సమగ్ర పాల ప్రాథమిక అమ్మకారులచే పాల పానీయశాల (మిల్క్‌బార్) నేటి ఉదయం ప్రారంభంచేయబడింది. పాలను

శ్రీకాకుళం ఉప ఎన్నికకు తేదీలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 29 : శ్రీకాకుళం లోక్‌సభ నియోజకవర్గం ఉపఎన్నికకు నామినేషన్‌లు దాఖలు చేయుటకుఆఖరు తేదీ ఏప్రిల్ 3. ఏప్రిల్ 4వ తేదీన నామినేషన్ల పరిశీలన జరుగుతుంది.

ఏప్రిల్ 6 లోగా ఉపసంహరణలు చేసుకోవచ్చు. అవసరం అయితే పోలింగు ఏప్రిల్ 27న జరుగుతుంది. ఏప్రిల్ 29 లోగా ఎన్నిక పూర్తి అవవలసి వుంటుంది.

అసెంబ్లీ సభ్యత్వం స్వీకరించిన స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన రాజీనామా చేసినందుకు ఈ ఉపఎన్నిక అవసరం అయింది.

గుంటూరు విజయవాడ మధ్య విమానాశ్రయం : కేంద్రం పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 29. గుంటూరు, విజయవాడల మధ్య విమానాశ్రయాన్ని నిర్మించాలన్న ప్రతిపాదన ఒకటి గత నెలలోనే ప్రభుత్వానికి అందినదని, ఆ ప్రతిపాదన యిప్పుడు ప్రభుత్వం పరిశీలనలో వున్నదని కేంద్ర పౌర విమానయాన, యాత్రాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ నిన్న లోక్‌సభలో శ్రీ ఎం. సుదర్శనం ప్రశ్నకు సమాధానం చెప్పారు.

ధర్మతేజ బంధువుల ఆస్తులపై దర్యాప్తు

న్యూఢిల్లీ, మార్చి 29

డాక్టర్ ధర్మతేజ బంధువులు బొమ్ములకొనుగోలుకు సంబంధించిన వ్యవహారాలపై విస్తృతంగా దర్యాప్తు జరుగుతున్నదని నేడు రాజ్యసభలో శ్రీ రామ్ సుభగ్ సింగ్ ప్రశ్నకు అర్థికశాఖ సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్ సమాధానంగా తెలియజేశారు.

EDUCATIONAL

Accounts/Auditor Andhra Pradesh Questions/Answers & summaries – are available for subordinate Officers Parts I & II Executive Officers. P.W.D. and Zilla Parishad Tests. Apply: Account Test Institute Madras-8

వైద్యము

గోవ్రుహోమియోపతి సంస్థ నుండి పోస్టుద్వారా ఉన్నత M.D.H.Diploma పొంది సుఖంగా జీవించండి. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి. Premier Homoeopathic Medical College, 1222, Sector-22B, Chandigarh

ఏజెంట్లు కావలెను

లాభసాటి కమీషన్ పద్ధతిమీద శాల్వలు, షర్టింగులు, సూటింగులు అమ్ముటకు ఏజెంట్లు కావలెను. రోజూ బహుమతులు అవసరము. కాంపిల్సు ఉచితముగా పంపబడును.
Aroma textiles, Ludhiana.

ప్రకటన

కండెన్సుడు కోర్సు ఆంధ్ర మెట్రిక్ పరీక్షకు 18 — 30 సంవత్సరముల మధ్య వయస్సుగల పేద స్త్రీలకు ఉచిత శిక్షణ— ఢిల్లీ సెంట్రల్ సోషల్ వెల్‌ఫేర్ బోర్డువారి సహాయముతో ఏర్పాటు—1962 సం.లో 4 వ ఫారము చదివిన వారినేగాకుండినవే లేక 1964 సం.రంలో 3 వ ఫారము చదివియుండినను లేక పైచెప్పినట్లు చదివి మూడవ సం.రం స్టాండర్డు గలవారు, 18 నుండి 30 సం.రముల లోపు వయస్సు కలిగియున్న అన్ని కులముల, మతముల పేదస్త్రీలకు 1967 మే 1వ తేదీ మొదలు 1969 మార్చివరకు ఉచిత భోజన వసతులతో ఆంధ్రా యూనివర్సిటీ మెట్రిక్యులేషన్ పరీక్షకు ఉచిత శిక్షణ రెగ్యులర్‌గా హిందూస్త్రీ పునర్వివాహ సహాయక సంఘ యాజమాన్యమున యివ్వబడును. విధవా స్త్రీలు, అనాథస్త్రీలు, భర్తచే విడువబడిన స్త్రీలకు ప్రాముఖ్యత యివ్వబడును. అభ్యర్థినులు వారు చదివిన పాఠశాల సర్టిఫికేట్లతో దరఖాస్తులు 1967 ఏప్రిల్ 15 తేదీలోపుగా ఈ క్రింది ఎడ్రస్‌కు పంపుకొన వలెను. ఏప్రిల్ 20 తేదీన ఇంటర్వ్యూ ప్రవేశపరీక్ష జరుపబడును. A S Chetti, సెక్రటరీ, హెచ్.ఎస్.పి.ఎ.ఎస్. సంఘం, నరసాపురం. వ. గోదావరి జిల్లా.

కనబడుటలేదు

బాబూ! నీవు ఇల్లు వదిలినాటి (21—3—67) నుండి నీ మీద ఎన్నో ఆశలు పెట్టుకున్న నీ తల్లి నిద్ర లేమి రమలు మాని చనిపోయే స్థితిలో వున్నది. నీవెక్కడున్నా S. K. జయప్రకాష్ నల్గురు ఏడ్చుచున్నారు. గనుక నీవు ఎక్కడవున్నా వెంటనే బయలుదేరి రాగలవు. నీ అన్ని కోర్కెలు పేరుకు తీర్చగలము.
పదరు జయప్రకాష్ కుటుంబానికి పరియు ఆతనితోపాటు వచ్చిన B కేసు అనే కుర్రవానిని వెతికి యీక్రింది అడ్రస్సులో ఎవ్వటనైనా, ఎప్పుడిచినవారికి ఖర్చులు తగినంత బహుమానము యివ్వగలము.
ఇట్లు మీ మామయ్య,
బి జోసఫ్, గవర్నమెంట్-హౌస్, C/o K. V. స్వామి D R. నెం. 10, ఆదియప్పనాయక్‌పేట్, మద్రాస్-1
S T. లోకమ్మ, L.I.C డెవలప్‌మెంట్ ఆఫీసు జగత్యాల, కరీంనగర్ జిల్లా.

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5—50
1) కొక్కోక శాస్త్రం (2) సుభాగ్రత్ 3) మంచిన పదములు (4) 84 ఆసనాలు (5) రహస్య ఘాటాఆట్టం. ఒక్కొక్క పుస్తకం రు. 2/—. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.
SULEKHA TRADERS (APD-7 Beat No 13, Aligarh.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది వూళ్ళలో ఆంధ్రపత్రికదినపత్రిక సచిత్రవారపత్రిక మరియు భారతులను వారి స్థలం బాధ్యతపై చెలామణిచేయుటకు నూతన ఏజెంట్లు కావలెను.

ఊరు		జిల్లా
సమిస	—	తూర్పుగోదావరి
సీతానగరం	—	,,
ఎల్లవరం	—	,,
శ్రీశైలం	—	కర్నూలు

మేనేజరు, ఆంధ్రపత్రిక

రాష్ట్రంలో వ్యవసాయ ఇంజనీరింగ్ శాఖాశాల

చతుర్థ ప్రణాళికా కాలంలో ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 28 : వ్యవసాయ విశ్వవిద్యాలయాలు ప్రారంభించ వలసిందిగా రాష్ట్రాలను. కేంద్రం కోరింది అయితే కొద్ది రాష్ట్ర ప్రభుత్వాలు కొంత అనుమతిని వ్యక్త పరచాయని ఆహార వ్యవసాయ సహాయ మంత్రి శ్రీ ఎ. ఎస్. సిందే లోక్‌సభలో నేడు చెప్పారు.

శ్రీ యశ్‌పాల్‌సింగ్‌కు శ్రీ సిందే సమాధానం చెప్పారు. చతుర్థ ప్రణాళికా కాలంలో 1966లో బరిస్సాలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలను కొత్తగా ప్రారంభించడం జరిగిందని శ్రీ సిందే చెప్పారు.

ఈ సంవత్సరం జూలైలో మరొక దానిని మధ్యప్రదేశ్‌లో ప్రారంభించనున్నామన్నారు.

ప్రస్తుత ప్రణాళిక కాలంలో రాబోయే సంవత్సరాలలో నైనూరు, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్‌లలో మరి మూడు కళాశాలను ప్రారంభించ గలమని భావిస్తున్నారన్నారు

చతుర్థ ప్రణాళికాంతానికి వ్యవసాయ ఇంజనీరింగ్‌కు సంబంధించి 200 నుంచి పోస్టు గ్రాడ్యుయేట్లు 600లు మంది గ్రాడ్యుయేట్లు కావలసి ఉంటారు. కావలసిన దానికి, లభ్యమయ్యే దానికి కొంత వ్యత్యాసం ఉంటుంది.

కోచ్ నదిలో పడగా 24 గురి మృతి

రియూనియన్, మార్చి 28 : సెయింట్ లూకా సమీపాన ఒక చోట, ఒక కోచ్ 160 అడుగుల క్రింద నదిలో పడిపోయిన కారణంగా, 24 మంది మృతి చెందారని, మరొక 32 మంది తీవ్రంగా గాయపడ్డారనీ యిక్కడకు వార్తలు అందాయి. చనిపోయిన వారిలో అత్యధికులు స్కూలుపిల్లలు.

స్కూలు నుంచి యింట్లకు తిరిగి వెళుతున్న పిల్లలే ఈ కోచ్‌లో అధికంగా ఉన్నారు.

ఎలక్ట్రికల్ గైడ్ రు. 8
మోటారు మాన్యుయల్
మెకానికల్ భాగము రు. 8, ఎలెక్ట్రికల్ భాగము రు. 8, స్టీం ఇంజన్ డ్రైవింగ్ రు. 6 ఆయిల్ ఇంజన్ డ్రైవింగ్ రు 6, వెల్డింగ్ గైడ్ రు. 6. అన్నియు తెలుగు పుస్తకములు. కోట యజ్ఞరామశర్మ, ఎం. ఇ., చింతగుంట పాలెం, మచిలీపట్నం పోస్టు (కృష్ణా జిల్లా).

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది వూళ్ళలో ఆంధ్రపత్రికదినపత్రిక సచిత్రవారపత్రిక మరియు భారతులను వారి స్థలం బాధ్యతపై చెలామణిచేయుటకు నూతన ఏజెంట్లు కావలెను.

ఊరు		జిల్లా
సమిస	—	తూర్పుగోదావరి
సీతానగరం	—	,,
ఎల్లవరం	—	,,
శ్రీశైలం	—	కర్నూలు

మేనేజరు, ఆంధ్రపత్రిక

విజయవాడ - గుంటూరులలో అశ్లీల సాహిత్య ప్రచారం

కేంద్రాన్ని సంప్రదించి కటుదిట్టమైన చర్యలుతీసుకోగలమని ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 29 : గుంటూరు, విజయవాడ పట్టణాలలోనూ, తదితరచోట్ల కొన్ని సంచార గ్రంథాలయాలు ప్రజలకు అశ్లీల గ్రంథాలను అందజేస్తున్నవని నిన్న శాసనమండలిలో శ్రీ శ్రీరామమూర్తి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.

ఇలాంటి చర్యలను నిరోధించేందుకు ప్రభుత్వం తీసుకునే చర్యలేమిటో తెలుసుకోగోరుతున్నామని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి ఇందుకు ప్రత్యుత్తరమిస్తూ, అశ్లీల సాహిత్య ప్రచారాన్ని నిరోధించుటకు తమకు ఇష్టమేనని, ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి కటుదిట్టమైన చర్యలు తీసుకోవలసి ఉన్నదనీ తెల్పారు.

అశ్లీలము, అసభ్యము అయిన పోస్టర్లు, పుస్తకాలు, సాహిత్యం రాష్ట్రంలోకి ఇకా దిగుమతి కాకుండా చర్య తీసుకొనటం అవసరమని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్రంలో ముద్రితమై ప్రచురించబడుతున్న అశ్లీలము, అసభ్యము, సరళ వ్యభిచారము అయిన సాహిత్యాన్ని ప్రభుత్వంపై తిరుగుబాటును ప్రోత్సహించే సాహిత్యాన్ని నిషేధించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంత్రాంగం ఏమిటో తెలుసుకోగోరుతున్నారంటూ శ్రీ కూర్మాచార్యులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

హైదరాబాద్ అజ్మాయిషీలో ఉన్న పోలీసు శాఖ వినియోగించే అలాంటి యంత్రాంగమేమీ లేదని, ఈ విషయంలో ఐ. పి. సి. 292 వ సెక్షన్‌క్రింద అవసరమైన చర్య తీసుకునే బాధ్యత దానికే ఉన్నదని, హోమ్ శాఖలో ఇందునిమిత్తం ఒక ప్రత్యేక సెక్షన్ పని చేస్తున్నదనీ ముఖ్యమంత్రి వివరించారు.

"రాగ వైశాఖి" అన్న శీర్షికతో ఇటీవల ప్రచురించబడిన ఒక పుస్తకం ప్రభుత్వం దృష్టికి తీసుకురాబడ్డదనీ, దానిని నిషేధించే విషయం పరిశీలనలో ఉన్నదనీ శ్రీ బ్రహ్మానంద రెడ్డి చెప్పారు.

ప్రభుత్వ మాజీ అనువాదకుడు శ్రీ బోయి భీమన్న ఆ పుస్తకాన్ని రచించారనీ, సాంఘిక పరిస్థితులు నిజమైన ప్రేమను ఎలా బాధిస్తున్నవో తెల్పుతూ, ప్రేయసీ ప్రియుల వ్రాసుకున్న "ప్రేమ లేఖల"ను అందులో పొందుపరచబడినట్లు తెలియవచ్చిందనీ కూడా ముఖ్యమంత్రి అన్నారు.

అశ్లీలము, జుగుప్సాకరము అయిన సినిమా పోస్టర్ల విషయమై ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకున్నదో తెలుసుకోగోరుతున్నామంటూ శ్రీ వి.సి. రాఘవాచారి అడిగిన ఒక అనుబంధ ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ, ఆ పోస్టర్లు పెట్టేవారికి జుగుప్సాకరంగా ఉన్నా, యువజనులను ఆకర్షిస్తున్నాయని (నవ్వు) ముఖ్యమంత్రి అన్నారు. అయినప్పటికీ, అలాంటి పోస్టర్ల ప్రదర్శనను నిలువరించేందుకు తీసుకోవలసిన చర్యలను గూర్చి ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు. చలనచిత్రాల సెన్సార్ బోర్డుకు దా ఈ విషయాన్ని పరిశీలించదగునన్నారు.

సభాధ్యక్షుడు శ్రీ జి. బ్రహ్మయ్య ఈ దశలో జోక్యం కల్పించుకుని, అలాంటి పోస్టర్లు సెన్సార్ బోర్డులోని కొందరు సభ్యులకుకూడా ఆకర్షిస్తుండవచ్చునన్నారు.

శ్రీ నుక్కూబ్ మొహియుద్దిన్ మాట్లాడుతూ "వరల్డ్ బై నైట్" వంటి అశ్లీల చలనచిత్రాల ప్రదర్శనను నిలువజేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటో తెలుసుకోగోరుతున్నామన్నారు. అలాంటి చిత్రాలను దేశమంతటా ఎలా విడుదల కానిస్తున్నారని కూడా ఆయన అడిగారు.

ముఖ్యమంత్రి ఈ ప్రశ్నకు సమాధానం చెబుతూ, అలాంటిచిత్రాలు ఈ రాష్ట్రంలో ప్రదర్శింపబడుతున్న విషయం తమకు తెలియదనీ, చట్టసమ్మతంగానే అని విడుదలై ఉండవచ్చునేమో అన్నారు. అలాంటి చిత్రాలను ముందు ఫిల్మ్‌షో ముఖ్యమైన నగరాలలోనే ప్రదర్శిస్తున్నా రన్నారు.

యువతి యువకులు "బిగుతుదుస్తులు" ధరించకుండా చేసేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నదని శ్రీ సోమయ జులువేసిన ఒక అనుబంధ ప్రశ్నకు ముఖ్యమంత్రి ప్రత్యుత్తరమిస్తూ, యువజనుల నైతిక జీవితాన్ని పాడుచేస్తున్న అశ్లీల సాహిత్యం మూర్తి మాత్రమే ప్రస్తుతం వందలో చర్చిస్తున్నామని తెల్పారు.

అశ్లీలమైన పోస్టర్లను వేలాదిమంది జనం చూశారనీ, అవి ప్రభుత్వం దృష్టికి తీసుకురాబడినవని కూడా ముఖ్యమంత్రి చెప్పారు. అశ్లీల సాహిత్యానికి సంబంధించి సంతవరకూ దానిని చదివినవారు ప్రభుత్వం దృష్టికి తీసుకురావచ్చునని, ఈ సందర్భంలో ఆక్యం కల్పించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వానికగల అధికారాలు ఏమిటో కేంద్రంనుంచి తెలుసుకోవలసి ఉన్నదని వివరించారు.

—:o:—

మద్రాసు ఆహార మంత్రి నేడే హైదరాబాద్ రాక

హైదరాబాద్, మార్చి 29: మద్రాసు రాష్ట్ర ఆహారశాఖ మంత్రి శ్రీపదియలగన్ దేవు మద్రాసు నుంచి విమానంలో ఇక్కడకు వస్తున్నారు. 31వ తేదీన తిరిగి మద్రాసు వెళతారు. ఆయన ఇక్కడి లేక్‌వ్యూగెస్ట్‌హౌస్‌లో విడిది చేస్తారు.

హైదరాబాద్‌లో భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టం చేసినట్లు పోలీసు అధికారి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 29: నగరంలో రెండు హత్యలు జరిగిన సంఘటనలను పురస్కరించుకుని పోలీసు అధికారులు భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు.

బజార్‌ఘాట్, నాంపల్లి, చార్మినార్ ప్రాంతాలలో పోలీసు దళాలు పెద్ద సంఖ్యలో గస్తీ తిరుగు తున్నాయి..

ఇరుకుగా వున్న మోరు మూల సందులలోకి కూడా సాయుధ పోలీసులు జీపులలో తిరుగు తున్నారు. పతాక కవాతు ఎల్లప్పుడూ చేస్తున్నారు. ఇవిగాక సైకిళ్ళ మీద కూడా పోలీసులు గస్తీ తిరుగు తున్నారు.

సంఘ వ్యతిరేక శక్తులపై నిఘా వేయబడింది.

మారణాయుధాలను ఎవరూ తీసుకునివెళ్ళరాదన్న ఉత్తర్వులు కట్టుదిట్టంగా అమలు పరుస్తున్నారు.

ఇదిలా వుండగా బజార్‌ఘాట్‌లో ఒకవ్యక్తి కత్తితో పొడిచి హత్య చేశాడన్న అనుమానంపై పోలీసులు నిన్న ఒక వ్యక్తిని అరెస్టు చేశారు.

సంఘర్షణలు జరిగిన ప్రాంతాలలో తిరిగి మామూలు పరిస్థితి ఏర్పడు తున్నదనీ, శాంతి, భద్రతల రక్షణకు తాము అన్ని చర్యలు తీసుకుంటున్నామని పోలీసు ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

జమాబందీ పద్ధతి రద్దుకు అభ్యర్థన

అదనపు పద్దులపై చర్చలో సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 29: శ్రీ అక్కరాజు వాసుదేవరావు (కాంగ్రెసు) శాసనసభలో 67—68 అదనపు పద్దులపై జరిగిన చర్చలో పాల్గొంటూ రెవిన్యూ బోర్డును జమాబందీ పద్ధతిని, భూమి శిస్తును రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఉప సభాపతి శ్రీ వానుదేవ కృష్ణాజీ నాయక్ అధ్యక్షస్థానంలో ఆశీనులయ్యారు.

శ్రీ వాసుదేవరావు బడ్జెట్టు చప్పగా ఉన్నదనటంలోగాని, ఉప్పగా లేదనటంలోగాని అర్థం లేదనీ వాస్తవ పరిస్థితులకు అనుగుణముగా ఉన్నదనీ చెప్పారు. ప్రభుత్వం దేశంలో మారిన పరిస్థితులకు తగినట్లుకొత్త దృక్పథంతోవ్యవహరించాలని విన్నవించారు. సర్గోండ జిల్లాలో అడవులశాఖ అనేది అడవులు లేవు గనుక అనవసరమనీ గ్రామీణులను బాధించటానికి తప్ప యీ శాఖ చేస్తున్నఉపకారం లేదనీ వాదించారు.

అతివాది కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీతరిమెల నాగిరెడ్డి ప్రభుత్వమునకు మూతనైన అవగాహన ఉన్నట్లు కన్పించిందని, చిందరవందరలోచింపిన విస్తరిని దిరిబడ్డట్టు తయారు అయిందని విమర్శించారు. ప్రజల బాధలు నివారించేట్టు, బడ్జెట్టు ఉండాలని అప్పులు చేసే ముందు ప్రభుత్వము సభవారి అనుమతి పొందాలని ఆసుపత్రులకుకేటాయించే సొమ్తాలు పెంచాలని చెప్పారు.

శ్రీ మన్నే చిన్నానాగయ్య (స్వతంత్ర) రైతు కష్టాలను నివారించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీ డి. వెంకటేశం (ఇండి) పాఠ్యపుస్తకాల తీర్పు పరిశంగా ఆంధ్రలో వచ్చిన గ్రామాల ఎడ తగు శ్రద్ధచూపించాలని, రైతులకు పాస్‌బుక్ పద్ధతి ఏర్పరచాలనిచెప్పారు. శ్రీ టి. సి. మరప్ప (ఇండి)) కల్యాణదుర్గము తాలూకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు ఇవ్వాలని పద్యనిషేధము రద్దు చేయరాదని తెల్పారు. శ్రీ ఒ. వెంకటసుబ్బయ్య (ఇండి) సామాజిక ప్రాజెక్టు నిర్మాణము జరగాలని చిన్న నీటి పనరులవద్ద పెట్టు శ్రద్ధను ప్రభుత్వము చూపాలని అన్నారు.

శ్రీ పానుగంటి వీర్యయ్య (కాంగ్రెస్) కొత్తగూడెం గనుల కార్మికులకు మంచినీటి సౌకర్యము వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. కాంగ్రెస్ సిద్ధాంతాలు గొప్పవని తాము పాత కాంగ్రెస్‌వాదిని పాత కాంగ్రెస్ కొత్త కాంగ్రెస్ అని ఏర్పడినదని, కాంగ్రెస్‌కు భవిష్యత్తు గోచరించడము లేదని. ఇప్పటి విద్యావిధానమే అన్ని లోపాలకు మూలంగా ఉన్నదని, తిట్టినవాడికన్నా తిట్టు పడిన వాడికే మంచిదని చెప్పారు.

శ్రీ టి. పురుషోత్తమరావు (ఇండి) బిన్న పాత్రకభావాలని, కాంగ్రెస్‌వారు చెబుతూనే ఉన్నారు గానీ అమలుకన్పించడని, ఈ కాన్సు బోర్డు రద్దు చేయాలని అన్నారు.

సమావేశం సాయంత్రం నాలుగు గంటలకు వాయిదా వేశారు.

ఉప సభాపతి ఎన్నిక

అనంతరం సభ వాయిదాపై తర్జన భర్జన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్ మార్చి 29: ఉప సభాపతి ఎన్నిక అయిన తరువాత శాసన సభా సమావేశాన్ని వాయిదా వేయు సందర్భము లేదని సభాపతి శ్రీ జి. వి. సుబ్బారెడ్డి ఇవేళ శాసన సభలో వచ్చిన మీ మాంసకు బదులుగా చెప్పారు.

కర్నూలులో ఉప సభాపతికి పదవికి పోటీ జరిగినప్పుడు సభ వాయిదా వేశారనీ తరువాత యిక్కడ పోటీ జరుగ లేదనీ ఆ ప్రకారం సభలో వాయిదా వేయాలనీ శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య సూచించారు.

శ్రీ తరిమెల నాగిరెడ్డి ఇంతపూర్వం ఒక్కసారే ఎన్నిక యీ పదవికి జరిగిందని అప్పుడు వాయిదా వేశారనీ చెప్పారు.

పోటీ జరిగినా జరుగక పోయినా సభ వాయిదా వేయ. లని ఎక్కడా లేదని నిన్నలోక్ సభలో ఎన్నిక జరిగాక సభ వాయిదాపడలేదనీ, ఒక్క సందర్భంలో ఆంధ్రలో జరిగి వుండవచ్చుగానీ అది సంప్రదాయంగా ఏర్పడ లేదనీ సభ్యులు అన్నారు.

శ్రీ జి. బి. ఆప్పారావు సాయంకాలం నాల్గు గంటల వరకు సమావేశాన్ని వాయిదా వేయమన్నారు.

సభాపతి ప్రభుత్వ అభిప్రాయం అడుగగా సాయంత్రం సమావేశానికి కనీసం 24 గంటలయినా వ్యవధిగా నిర్ణయం జరుగాలనీ లేకపోతే అందరికీ ఇబ్బందిఅనీ ముఖ్యమంత్రి అన్నారు. అదనపు పద్దులపై రేపు తాము సమాధానం యిచ్చే పద్దులపై ఇవేళ సాయంత్రం గూడ సభ పెట్టుకోవటానికి తమకు అభ్యంతరం లేదని ముఖ్య మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అన్నారు.

తరువాత 67—68 అదనపు పద్దులపై సభవారు చర్చను కొన సాగించారు.

—:o:—

పాక్‌చే 37 సార్లు గగనపరిధి ఉల్లంఘన

న్యూఢిల్లీ, మార్చి 29 : తాష్కెంట్ ప్రకటన అనంతరం పాకిస్తాన్ విమానాలు 37 సార్లు భారత గగన పరిధిని ఉల్లంఘించినవని ఇంతవరకు, ప్రభుత్వానికి అందిన సమాచారం తెలుపుతున్నదని రక్షణ మంత్రి శ్రీ స్వరన్‌సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ధూల్‌పేటలో సారా బట్టీలపై దాడి

60 మంది అరెస్టు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 29: ధూల్‌పేటలో నిన్న హైదరాబాద్ నగర పోలీసులు అనేక సారాబట్టీల పై దాడిచేసి 60 మందిని అరెస్టు చేశారు.

12 ప్లాటూన్లు సాయుధ పోలీసులు, పోలీసు అసిస్టెంట్ కమిషనర్ శ్రీ భాస్కరరెడ్డి ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు ముందు సిద్ధం చేసుకున్న పథకం ప్రకారం ఈ దాడి జరిపారు.

డిప్యూటీ పోలీసు కమిషనర్ (శాంతి, భద్రతలు) శ్రీ హనుమంత నాయుడు ప్రత్యక్ష పర్యవేక్షణలో దాడి నిర్వహించ బడింది.

60 గ్యాలన్లు జేదంబాను, నూరు కుండలు స్వాధీన పర్చు కున్నారు. పులియు బెట్టిన బెల్లపు పానకాన్ని పారబోశారు.

అనుమానించ దగిన అనేక ప్రాంతాలలో పోలీసుగస్తీ ఏర్పాటు చేశారు.

—:o:—

రాజధానిలో భద్రత

ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 29: నగరంలో ఇటీవల అల్లరులు ప్రస్తావించి "ఇప్పటికీ పరిస్థితి సంతృప్తికరంగా లేదు"అని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న సాయంకాలం శాసన మండలిలో పేర్కొనినట్లు మామూలు పౌరులకు భద్రత కలుగ జేసేందుకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకొనుటకు నిశ్చయించింది"అని స్పష్టం చేశారు.

శ్రీ రామారావు శ్రీ పై. సి. రంగారెడ్డి గార్ల సానుభూతి తీర్మానాలకు సమాధానం యిస్తూ ముఖ్యమంత్రి చార్మినార్ ప్రాంతంలో ఒక వ్యక్తి మృతికి దారితీసిన సంఘటనల విధానము తెలియదు జేశారు. అది కేవలం వ్యక్తిగతమైన తగాదాయేనని "దీనికి సంబంధించినట్టి కారణం ఏమీ లేదు"అని ఆయన పునరుద్ఘాటించారు.

గత 10 సంవత్సరాలుగా రాష్ట్రం రాజధానిగా మారిన తరువాత నగరంలో కొంత ఉద్రిక్తత ఏర్పడింది. కొందరు వ్యక్తులు ఉద్రిక్తతను ఎక్కువ జేసే చర్యలు జరిపారు. నగరంలోపల భాషా పత్రికా వాలాలు ప్రస్తావించి అవి కొన్ని సంఘటనలను ప్రేరేపించగల వని యిట్టి సంఘటనలు మారు జరగని నిర్వహణ శాఖని ముఖ్య మంత్రి పేర్కొన్నారు.

అగ్నిగుండాల రాగి గనుల వినియోగం

ప్రభుత్వం తగు చర్యలు గైకొనగలదని ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్ మార్చి 29: శ్రీ తులా బండుల నాగేశ్వరరావు (కాంగ్రెసు) ఇచ్చిన సాయంత్రము శాసనసభలో 1967—68 అదనపు పద్దులపై జరిగిన చర్చలో పాల్గొంటూ, మంగళగిరి నియోజకవర్గంలో చేనేత పారిశ్రామికుల కష్టాలను ప్రభుత్వం నివర్తించాలన్నారు

లా కమిషన్‌లో వున్న హెచ్చు సిబ్బందిని తగ్గించాలని, తాసీ జరుగుతున్న వ్యవహారాలు త్వరగా తేలేట్లు చూడాలని కోరారు.

ఉపసభాపతి శ్రీ వానుదేవకృష్ణాజీనాయక్ అధ్యక్షస్థానంలో ఆశీనులైనారు.

శ్రీ ఇ. వడపల్లి (కాంగ్రెసు) హరిజనులకు స్మశానభూములు కేటాయించాలని విన్నవించారు. ఉద్యోగాలలోను, పాఠశాలల్లోను నిబంధనలను అనుసరించి స్థానాలు ఇప్పించాలని కోరారు.

శ్రీ వెలిపల సీతారామయ్య (కాంగ్రెసు, ప్రభుత్వ ధాన్య సేకరణ విధానము రైతులకు కష్టాలనుకలిగిస్తున్నందునరైతులకు కష్టాలు లేకుండా వుండేట్లు చూడాలని సూచించారు రెవిన్యూ, అవసరమైనచోట ఉదారముగా ఇప్పించాలని కోరారు.

శ్రీ ఉరిదపల్లి నారాయణమూర్తి (మిత వాద కమ్యూనిస్టు), తాటిపెల్లి పరిశ్రమలో వున్నవారిఇబ్బందులు ప్రభుత్వము గమనించి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలన్నారు.

శ్రీ ఎ. నరసింగరావు (కాంగ్రెసు) పెద్దేరు ప్రాజెక్టు దర్యాప్తు పనేళ్ళబట్టీ జరుగుతోందని త్వరగా ఈ దర్యాప్తు ముగించి సత్వరముగా ప్రాజెక్టు పని చేపట్టాలన్నారు.

గ్రామాల అభ్యుదయానికి ప్రభుత్వము మంచి శ్రద్ధ చూపించాలన్నారు.

శ్రీ రామిరెడ్డి (ఇండిపెండెంట్) భూపరిశిస్తు మదింపునిషేధము రద్దు చేయాలని కోరారు. శ్రీ ఖాజా నిజాముద్దీన్ (వుజ్లీస్) దవుర్నవ్య చర్యలను మలకలపోలుగా చిత్రించారదనివార్మినార్ ప్రాంతములో ముఖ్యమంత్రి పర్యటన వల్ల ప్రశాంత పరిస్థితులు నెలకొనలేదని చెప్పారు.

శ్రీ బద్దివిశాల్‌పిట్టి (ఎస్. ఎస్. పి.) ప్రజలపై పన్నుల భారము పెరిగి పోతున్నదని సాయ్యవాద పద్ధతిన ప్రజల ఇక్కట్లు తీర్చాలని తెలిపారు.

శ్రీమతి భానుమతి (కాంగ్రెసు) గుండ్లకమ్మ ఏటివరదలను అరికట్టి ఆ నీరు సాగుకు తోడ్పడేట్లు చేయాలన్నారు. అగ్నిగుండాల రాగి గనులను నుంచి ఉపయోగంలోనికి వచ్చేట్లు చూడాలన్నారు.

ముఖ్యమంత్రి వెంటనేసమాధానము రుస్తూ ప్రభుత్వము ఈ విషయమై శ్రద్ధ వహించి పని చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం కూడా పెద్దఎత్తున ఈ గనులను వినియోగములోకి తీసుకురాదలచిందని చెప్పారు.

శ్రీకి లారి గోపాలనాయుడు (కాంగ్రెసు, రాయలసీమలోను, చిత్తూరు జిల్లాల్లోను శాశ్వత క్షామ నివారణ చర్యలు ఉపక్రమించాలని తెలిపారు. సత్వరము ఆనకట్ట సత్వరము చేపట్టాలన్నారు.

శ్రీ రజబ్ ఆలీ (అతివాద కమ్యూనిస్టు) ఈ అధిక ధరల దాడిలో పేదల ప్రజలకు మూర్చి ప్రభుత్వంశ్రద్ధ వహించాలని చెప్పారు బందరు భూములు పంచకపు సత్వరము జరిపించాలని చెప్పారు.

శ్రీ కె. లక్ష్మీకాంతరావు (కాంగ్రెసు) తెలంగాణా నిగులు నిధులు తెలంగాణా భాగానికే వినియోగించి ప్రాంతీయ అసమానత్వాన్ని తొలగించాలని విన్నవించారు.

విద్యుచ్ఛక్తికి భారత్ మండలి

శ్రీ కె. ఎల్. రావు ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 29: అఖిలభారత విద్యుచ్ఛక్తి సంఘటి తత్సంబంధమైన యితర విషయాలు రాష్ట్ర విద్యుచ్ఛక్తి మంత్రులు జరిపే తరువాత సమావేశంలో చర్చింప బడగలవని కేంద్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తి సహాయ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు రాజ్యసభలో శ్రీ ఎస్. కె. వైశంపాయన్‌కు తెలియచేశారు..

రాష్ట్రాలలో ఒకే రకమైన విధానాలను రూపొందించుటకు. విద్యుదీకరణ కార్యక్రమం సమన్వయానికి మండలి పుద్దేశింప బడింది.

నాల్గవ ప్రణాళిక చివరికి ప్రాంతీయ గ్రిడ్‌లతో ప్రభుత్వ దశపూర్తి కాగలదని భావిస్తున్నామనీ, దీనివలన 5వ ప్రణాళిక కాలంలో అఖిల భారత గ్రిడ్ ఏర్పాటుకు వీలుంటుందనీ శ్రీ ఎఫ్. సి. షాకు జవాబుగా డాక్టర్ రావు తెలియచేశారు.

1965లో భ విమిశ్రమకు సంబంధించి అనేక ప్రతి పాదనలు ప్రభుత్వం పరిశీలించింది. పత్రికలలో వచిన ప్రతిపాదన కూడా వాటిలో ఒకటి. ఇప్పుడు న్యాయ విషయాల శాఖ పరిశీలించే వివిధ ప్రతిపాదనలలో అది ఒకటి అని శ్రీ రాజు వివరించారు.

—:o:—

ఉస్మానియా యూనివర్సిటీ బడ్జెట్

సెనెట్ ఆమోదం

హైదరాబాద్, మార్చి 29: ఉస్మానియా యూనివర్సిటీ 1967—68 సంవత్సరం బడ్జెట్టును నేడు జరిగిన సెనెట్ సమావేశంలో ఆమోదించారు.

బడ్జెట్టును సమర్పించిన ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. అబ్బాసీ మాట్లాడుతూ, ఉస్మానియా యూనివర్సిటీ వారు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మింతేనే ఆర్థిక సహాయం కోసం ఎదురు చూడ కుండా జాగరూకతతో నిర్వహించాలని చెప్పారు.

గడ్డు లోజులు ముందున్న పని, ఏ మైనప్పటికీ విద్యా భోధన ప్రమాణాలు తగ్గిపోకుండా యూనివర్సిటీ తగు చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు.

నాల్గవ ప్రణాళిక క్రింద ఈ బడ్జెట్టులో పెద్ద పథకమేదీ పేర్కొన బడలేదు 1967—68 బడ్జెటు అంచనా, 2.53 లక్షలలోటుగానున్

వియత్నాంలో శాంతి

'హనోయ్‌నిరాకరించిన అమెరికా కృషిమానదు'

థాంట్ పథకంపై జాన్సన్ ప్రకటన

వాషింగ్టన్, మార్చి 29 :

ఉథాంట్ కొత్త ప్రతిపాదనను ఉత్తర వియత్నాం తిరస్కరించడం విచారకరమని, అయితే అమెరికామాత్రం వియత్నాం సమస్యకు పరిష్కారాన్ని సాధించడంకోసం గట్టిగా కృషి చేస్తుందని అధ్యక్షుడు జాన్సన్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఉథాంట్ తన కొత్త ప్రతిపాదనను వెల్లడించిన కొంది గంటలకే వాషింగ్టన్‌లో జరిగిన ఒక విందులో శ్రీ జాన్సన్ ప్రసంగిస్తూ సమితి ప్రధాన కార్యదర్శి ప్రతిపాదనలకు అమెరికా ఖచ్చితమైన, అనుకూలమైన సమాధానం యిచ్చినదన్నారు. దక్షిణ వియత్నాం కూడా నిర్మాణాత్మకంగా జవాబిచ్చినదని చెప్పారు.

హనోయ్ నైతికి ఎలా వున్నప్పటికీ, శాంతి అన్వేషణకు అమెరికా తన కృషిని కొనసాగిస్తుందని ప్రతిఒక్కరికీ తాను స్పష్టం చేయదలిచానని ఆయన అన్నారు.

రస్క్ వివరణ

అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, వియత్నాం అనే సమితికి సంబంధించిన వ్యవహారం కాదని హనోయ్ ఇవాబిచ్చినదన్నారు. "శాంతికి అవకాశాలు, కల్పించే యంత్రాంగం ఒకటి వుంటాని మనం హనోయ్ అధికారులకు చెప్పవలసియున్నది. ఆ యంత్రాంగం బిక్యరాజ్యసమితి కాకపోతే, జెనీవాసభ లేక పోతే దయచేసి మార్గాలుకనుగొనాలి" అని ఆయన అన్నారు.

అమెరికా సమాధానం

ఉథాంట్‌చేసిన కొత్త ప్రతిపాదనలకు అమెరికా ప్రతినిధివర్గం మార్చి 18 న తేదీన యిచ్చిన సమాధానం పాటాన్ని విడుదల చేశారు.

హనోయ్‌తో నిర్విబంధంగా ఏ సమయంలో నైనా, ఎక్కడయినాసరే చర్చలు జరపడానికి అమెరికా సిద్ధంగా వుందని ఈ లేఖలో తెలియజేశారు. ఇందుకుకూడు ప్రధాన కార్యదర్శి సూచించిన త్రిసూత్ర పథకాన్ని అమెరికా ఆమోదించినట్లు అందులో పేర్కొంటారు.

ఉత్తర వియత్నాం వార్తాసంస్థ మొన్న పంపిన ఒక వార్తాప్రకారం ఉథాంట్ ప్రతిపాదనను హనోయ్ తిరస్కరించినదనిచెప్పుకోవచ్చు.

పాశ్చాత్రికమైన యుద్ధనిరమణ పిదప 1954 జెనీవా సమావేశాలను ఏర్పాటుచేసే ప్రతిపాదను గురించి చర్చించాలన్న ప్రతిపాదన వియత్నాంలోని వాస్తవ పరిస్థితికి అనుగుణంగా లేదని హనోయ్‌లో ఉత్తరవియత్నాం విదేశాంగశాఖ ప్రతినిధి ప్రకటించినట్లు ఆ వార్తా సంస్థ పేర్కొన్నది.

రష్యాతో కలిసి పని చేయడానికి బ్రిటన్ యత్నం

ఇదిలా వుండగా ఉథాంట్ కొత్త సూత్రం విషయంలో రష్యాతో కలిసి పనిచేయడానికి బ్రిటన్ తన సంసిద్ధతను వెలిబుచ్చినట్లు లండన్‌నుంచి ఒక వార్త వెలువడింది.

బ్రిటిష్ విదేశాంగమంత్రి జార్జిబ్రౌన్ మార్చి 17న ఉథాంట్‌కు ఒక లేఖ వ్రాస్తూ కొత్త ప్రతిపాదనపట్ల హర్షం వెలిబుచ్చుతూ శాంతిపథన కృషిలో పురోగతి సాధించడానికి అవి చక్కటి అవకాశాలు కల్పించా యన్నారు.

—:o:—

వి. సి. సి. బ్యాంకు ఉద్యోగుల సమ్మెవిరమణ

విజయవాడ, మార్చి 29 : విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఉద్యోగులందరు లూ ఉదయం తమ మామూలు ఉద్యోగవిధులు నిర్వహించటం కోసం పనిలో చేరారు.

వీరంతా గత 46 రోజులుగా సమ్మె చేశారు.

నిన్న రాత్రి వారికి హైదరాబాదు నుండి అందిన సమాచారాన్నిబట్టి సహకార సంఘాల రిజిస్ట్రార్ హామీని పురస్కరించుకొని సమ్మె విరమించారు.

సమ్మె విరమణలో రాష్ట్ర బ్యాంకు ఉద్యోగుల యూనియన్ నుండి వ్యవ కార్యదర్శి శ్రీ ఏ. సూర్యరావు, వి. సి. సి. బ్యాంకు ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ ఎం. పూర్ణచంద్రరావు గారలు నిర్వహిస్తున్న ఆమరణ నిరాహారదీక్ష, బ్యాంకు ఉద్యోగులు రోజుకు ఒకరుగా నిర్వహిస్తున్న 24 గంటల ఉపవాసవ్రతం కూడా ఉపసంహరించబడ్డాయి.

ఉద్యోగుల ప్రతినిధులకు, యజమానులకు, ప్రభుత్వాధికారులకు మధ్య హైదరాబాదులో జరిగిన సంప్రదింపుల ఫలితంగా యిప్పుడు యీ సమ్మె విరమణ జరిగింది.

బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఈశ్వరగంటి బాల వీరరావయ్య యింకా హైదరాబాదులోనే వున్నారు.

—:o:—

బెంగుళూరు, మార్చి 29— హైకోర్టు న్యాయమూర్తి ఉపసభాపతిగా కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. మంజునాథ్ (షెడ్యూలు కులాల ప్రతినిధి) నిన్న ఎన్నికయ్యారు. శ్రీ మంజునాథ్ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప సొంత జిల్లా అయిన చిత్రదుర్గంలోని హిరియూర్ నుంచి ఎన్నికయ్యారు. ఆయనతో ఉపసభాపతి పదవికి పోటీచేసిన స్వతంత్ర అభ్యర్థి పోటీ పోయారు. (స్వ. వి.)

విజయవాడలో కనకదుర్గ కళాసమితి ఆధ్వర్యాన ఆదివారంనాడు రైస్‌మిల్లర్ల హాలులో శ్రీ మధురపణి ఆయ్యర్ పాటకచేరి జరిగింది.

అమెరికా మగువలు: ఆంధ్ర బీడీలు

హైదరాబాద్, మార్చి 28 : అందమైన, ఆకర్షణీయమైన రూపంలో బీడీలు తయారు చేస్తే అమెరికాలో మంచి గిరాకీ రాగలదని ముఖ్యంగా అమెరికన్ స్త్రీలు ఎక్కువగానే అవకాశం వుంటుందని, తద్వారా మన దేశానికి విదేశీమారకద్రవ్యం మరింత లభించగలదని భారత విదేశీ వాణిజ్యసంస్థ డైరెక్టర్ జనరల్ శ్రీ హెచ్.సి. పురి నేడిక్కడ జరిపిన పత్రికా గోష్ఠిలో చెప్పారు.

విదేశీయుల కళ్ళు పడేటట్లు మన బీడీలను ఆకర్షణీయంగా తయారు చేయడానికి కృషి జరగాలని ఆయన సూచించారు.

ప్రస్తుతం మన బీడీలు, పులేసియా, సింహళం, సింగపూర్‌లకు మాత్రమే ఎగుమతి అవుతున్నవి.

ప్యాకింగ్‌ను మెరుగుపరచి పశ్చిమదేశాలకు కూడా ఎగుమతి చేయడానికి ప్రయత్నించాలని శ్రీ పురి సేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌నుంచి ఎగుమతుల అభివృద్ధికి తమ సూచనలు చేసేందుకు ఈ సంస్థవారు త్రైమాసికాలుగా సమగ్రమైన సర్వే జరిపారు. పశ్చిమ జావాలో రాష్ట్రప్రభుత్వానికి నివేదిక అందజేస్తారు.

వ్యవసాయం, పారిశ్రామిక, ఖనిజ, తదితర వాణిజ్య వస్తువులు ఉత్పత్తి, ఎగుమతుల విస్తరణావకాశాలపై ఈ సంస్థ సర్వే జరిపింది. సర్వేబృందానికి రాష్ట్రప్రభుత్వం లోగడ అభ్యర్థించింది.

—:o:—

అదిలాబాద్ జిల్లా పరిషత్తు అధ్యక్షులుగా శ్రీ సి. నారాయణ రెడ్డి ఎన్నిక

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 29— అదిలాబాద్ జిల్లా పరిషత్తు అధ్యక్షులుగా మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ సి. నారాయణరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఆయన పేరును మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ప్రతిపాదించగా, ఉపాధ్యక్షుడు శ్రీ రామచంద్రరావు అన్నాజీ బలపరచారు. శ్రీ నారాయణరెడ్డి ఎన్నికైనట్టు పార్లమెంటు సభ్యుడు శ్రీ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే శ్రీ రాజారెడ్డి, జిల్లా కలెక్టరు శ్రీ కె. రంగారావు ప్రకటించారు. మిత్రులు, సభ్యులు పెక్కుమంది శ్రీ నారాయణరెడ్డిని పుష్పమాలలతో ముంచెత్తారు.

—:o:—

లోక్‌సభకు ఆచార్య కృపలానీ పోటీ

భోపాల్, మార్చి 29 : మధ్యప్రదేశ్‌లోని సుజనా లోక్‌సభ నియోజకవర్గానికి జరిగే ఉప ఎన్నికలో ఆచార్య కృపలానీ పోటీ చేయగలరని తెలుస్తున్నది. గ్వాలియర్ రాజమాత ఇక్కడ నుంచి లోక్‌సభకు, అసెంబ్లీకి ఎన్నికైనారు. ఆమె లోక్‌సభకు రాజీనామా జరిగినందున ఉపఎన్నిక జరుగుతూవుంది. ప్రతిపక్షాలన్నీ కృపలానీని సమర్థించగలవని తెలుస్తున్నది.

కేరళలో ధాన్య సేకరణకు కొత్త పద్ధతి అమలు

తిరువేంద్రం, మార్చి 28 : కేరళలో రేషనింగ్ మామూలుగా అమలుజరగడానికి అనువుగా వెంటనే తగినమొత్తం సన్నలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ కేరళ శాసనసభ నేడు తీర్మానించింది.

ఈ తీర్మానంపై నాలుగుగంటల చర్చ జరిగింది. ఆహారపరిస్థితి చాలా క్లిష్టంగా వుందని రెవిన్యూమంత్రి శ్రీమతి గౌరి సభ వారికి చెప్పారు.

రైతులందరికీ మొదటి రెండు ఎకరాల మీద దాన్యం రేషన్ మినహాయించినట్లు, మామూలులో వున్న వంటకు ఈ నిర్ణయం పర్తించదని రెవిన్యూమంత్రి శ్రీమతి గౌరి థామస్ ప్రకటించారు. చిన్న రైతులను ఆదుకోవడానికి ప్రోత్సహించడానికిగాను ఈ నిర్ణయం చేశామన్నారు. కౌలుదారుల నుంచి కౌలు రూపంలో ధాన్యంపొందే భూ స్వాములనుంచి, వారి కుటుంబంలోని వారికి 12 మాసాల రేషన్ చొప్పున లెక్కగట్టి మినహాయించి, మిగిలినధాన్యం యావత్తు సేకరించాలని కూడా రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని ప్రకటించారు. సేకరించిన ధాన్యానికి చెల్లించే ధరను పెంచడానికి ఆమె నిరాకరించారు. ఆంధ్ర, మద్రాసులలో క్వింటాల్‌కు 47 రూ. ధర ఇస్తూన్నా కేరళలోనే 32 రూ. ఇస్తున్నందున ఇంకా పెంచడం జరగదన్నారు.

హౌస్ సర్జనులు సమ్మె విరమణ సంభవమట

హైదరాబాద్, మార్చి 28 : ఆంధ్రప్రదేశ్‌లో ఎనిమిది లోజులుగా సాగుతున్న హౌస్ సర్జనుల సమ్మె, వారి కోర్కెలపట్ల సానుభూతిని ముఖ్యమంత్రి ప్రకటించిన దృష్ట్యా, విరమణ జరగగలదని తెలుస్తున్నది.

హౌస్ సర్జనుల సమస్య నేడు శాసన మండలిలో ప్రస్తావనకు వచ్చింది. వీరికి లాంఛ్ పనతులు ఉనితంగా కలిగించే విషయం సానుభూతితో పరిశీలించడానికి ముఖ్యమంత్రి సమ్మతి సూచించారు.

నెల్లూరు బియ్యం మద్రాసుకు సప్లయి

హైదరాబాదు, మార్చి 29 : నెల్లూరు జిల్లా పన్నబియ్యం మద్రాసునగరానికి సప్లయి చేసే మద్రాసునుంచి మొత్త కలి బియ్యం నెల్లూరుజిల్లాలోని పేద వర్గాలకు సప్లయి కాగల ఏర్పాట్లు జరగవున్నవి.

సివిల్ సప్లయిలమంత్రి శ్రీ వి. బి. రాజు నేడు ఈవిషయాన్ని శాసనమండలిలో చెప్పారు. పేదవర్గాలు పన్నబియ్యం కొనలేని స్థితిలో వున్నందున ఈ ఏర్పాటు తప్పనిసరి కాగలదని ఆయన అన్నారు. (యు.ఎన్.ఐ.)

లోకేశ్వరరావు ఇటీవల హైదరాబాద్‌లో దక్షిణమధ్యరైల్వే మండలం జనరల్ మేనేజర్ శ్రీ చోప్రాను కలుసుకుని అరండల్‌పేట స్టేషన్ బుకింగ్ ఆఫీస్ నిర్మాణం అవసరాన్ని వివరించారు. అధికారులు ఈ ప్రతిపాదనను తిరస్కరించడం న్యాయం కాదని శ్రీ కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. బుకింగ్ ఆఫీస్ నిర్మాణానికి ఆయన మూడు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు చేశారు. శ్రీ చోప్రా ఈ వ్యవహారం సానుభూతితో పరిశీలించి సౌకర్యాలు కలుగజేస్తామని తమకు హామీ ఇచ్చినట్లు శ్రీ కోటేశ్వరరావు తెలియజేశారు.

గుంటూరునుంచి హైదరాబాద్‌కు సరైన రైలు సౌకర్యం లేనందున ప్రజలు అనేక యిబ్బందులకు లోనవుతున్నారు. ప్రస్తుతం ఒక బోగీమాత్రం పూరీ—హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు జతచేస్తున్నారు. ఇందులో రద్దీ ఎక్కువగా వుంటున్నది. మరికొన్ని బోగీలు ఏర్పాటు చేయాలని పౌరులు కోరుతున్నారు. అంతేగాక గుంటూరునుంచి హైదరాబాద్‌కు సరాసరి ఎక్స్‌ప్రెస్ నడిపినట్లయితే ప్రయాణికులకు సౌకర్యం కలుగడమేగాక రైల్వేవారికి మంచి ఆదాయం లాభాలు. పూరీ—మద్రాస్ ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 1 వ తేదీనుంచి గుంటూరు, తీరప్రాంతంగా మళ్ళిస్తున్నారు.—సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌వలె పూరీ—మద్రాస్ ఎక్స్‌ప్రెస్‌ను గుంటూరుమీదుగా మళ్ళిస్తే, గుంటూరును పెయిల్ మార్గానికి కలిపినట్లు కాగలదని, కనుక రైల్వే వారికి ప్రయాణికులు కూడా సౌకర్యం పొందగలరని ప్రజలు భావిస్తున్నారు.

—:o:—

కాశ్మీర్ ఉపసభాపతి

జమ్మూ, మార్చి 28 : కాశ్మీర్ ఉపసభాపతిగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ చున్నీలాల్‌శర్మ నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

గుంటూరు రైల్వే స్టేషన్ విస్తరణ ఆవశ్యకత

బుకింగ్ ఆఫీసు ప్రతిపాదనల తిరస్కృతి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గుంటూరు, మార్చి 29 : గుంటూరు పట్టణం అభివృద్ధి చెందుతున్నవిధంగా పౌరులకు సౌకర్యాలు మెరుగుపడడంలేదు. పుర పాలకసంఘం సమకూర్చవలసిన అవసరాలను అటుంచి, కనీస సౌకర్యాలు కూడా తగినంతగా లేవు. జిల్లా కేంద్రం అగుటవల్ల రోజూ పట్టణానికి వేలాదిమంది ప్రయాణికులు వచ్చి వెడతారు. ముఖ్యంగా రైలు ప్రయాణికులు యిబ్బందులుపడుతున్నారు.

రైల్వేస్టేషన్ రైలుమార్గానికి దక్షిణ వైపున వుంది. పట్టణం రైలుమార్గానికి ఇరువైపులా సమానంగా విస్తరించి వుంది. అయితే ఉత్తరాగల పౌరులు, ప్రయాణం చేయవలసిన ఇతరులు స్టేషన్ చేరడానికి వ్యయప్రయాసలకు గురికావలసి వస్తున్నది. సిటీబస్సులు తగినన్ని లేనందున, రిక్షాబండ్లు ఎక్కువ కావడంలో ప్రయాణికులు చాల యిబ్బందులను ఎదుర్కొంటున్నారు. నిత్యం వేలాది ప్రజలు వచ్చే పట్టణ మధ్యభాగాన రైల్వే స్టేషన్ ఉత్తరపు వైపునకు విస్తరింపజేసి అరండల్‌పేట వైపున బుకింగ్ ఆఫీస్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా వుంది.

రైల్వేస్టేషన్‌లో గుంటూరు—మాచెర్ల రైలుపై కర్రతో కాలిబాట వంతెన నిర్మాణం చిరకాలంగా నలిచిపోయివుంది. ఈ వోవర్ బ్రిడ్జి నిర్మాణానికి లోగడ రైల్వేశాఖ సహాయ మంత్రి శ్రీరామ్‌సుభాగ్‌సింగ్ అంగీకరించారు. మొత్తం ఖర్చును భరించడానికి అంగీకరిస్తూ పురపాలకసంఘం తీర్మానించింది. ప్రాథమిక ఖర్చుకింద రెండువేల రూపాయలు చెల్లించారు. అయినప్పటికీ నిర్మాణంలో జాప్యం జరుగుతున్నది. ఈ వోవర్‌బ్రిడ్జి సత్వరమే నిర్మించవలసిన అవసరం ఎంతైనా వుంది.

అరండల్‌పేట వైపున బుకింగ్ ఆఫీస్ నిర్మాణం ప్రధాన సమస్యగా రైల్వే అధికారులు పరిగణించాలి. ప్రస్తుతం అరండల్‌పేట, బ్రాడీపేట, కొరిటిపాడు, కృష్ణనగర్, చంద్రమౌళినగర్ మొదలైన ప్రాంతాలవారు స్టేషన్ చేరడానికి ప్రదక్షిణాలు చేయవలసి వస్తున్నది. ప్రయాణికులద్వారాను, వస్తువుల రవాణా వల్ల కూడా గుంటూరు స్టేషన్‌లో రైల్వే వారికి మంచి ఆదాయం వస్తున్నది. గుంటూరు నుంచి పొగాకు ఎగుమతులవల్ల కేంద్రప్రభుత్వానికి 30 కోట్ల రూపాయల విలువగల విదేశీమారకం లభిస్తున్నది. కావున గుంటూరు పౌరులకు కనీస సౌకర్యాలు కలిగించవలసిన బాధ్యత ప్రభుత్వానిది. అరండల్‌పేటవైపున బుకింగ్‌ఆఫీస్ ఏర్పాటుచేయడమేగాక ప్రస్తుతం స్టేషన్‌యార్డులోవున్న వోవర్‌బ్రిడ్జిని అరండల్‌పేట మొదటిరైల్వేగేటువరకు విస్తరించవలయాలి. ఈ బుకింగ్ ఆఫీస్ ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ, పురపాలక సంఘం ఇదివరకే తీర్మానించింది. స్టేషన్‌ను సర్వేచేసిన అధికారులు కొత్త బుకింగ్ ఆఫీసు ప్రతిపాదనను తిరస్కరించినట్లు తెలుస్తున్నది.

స్థానిక పురపాలక సంఘం సభ్యుడు శ్రీ బంధా కోటేశ్వరరావు ఇటీవల హైదరాబాద్‌లో దక్షిణమధ్యరైల్వే మండలం జనరల్ మేనేజర్ శ్రీ చోప్రాను కలుసుకుని అరండల్‌పేట స్టేషన్ బుకింగ్ ఆఫీస్ నిర్మాణం అవసరాన్ని వివరించి విజ్ఞప్తి చేశారు. అధికారులు ఈ ప్రతిపాదనను తిరస్కరించడం న్యాయం కాదని శ్రీ కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. బుకింగ్ ఆఫీస్ నిర్మాణానికి ఆయన మూడు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు చేశారు. శ్రీ చోప్రా ఈ వ్యవహారం సానుభూతితో పరిశీలించి సౌకర్యాలు కలుగజేస్తామని తమకు హామీ ఇచ్చినట్లు శ్రీ కోటేశ్వరరావు తెలియజేశారు.

గుంటూరునుంచి హైదరాబాద్‌కు సరైన రైలు సౌకర్యం లేనందున ప్రజలు అనేక యిబ్బందులకు లోనవుతున్నారు. ప్రస్తుతం ఒక బోగీమాత్రం పూరీ—హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు జతచేస్తున్నారు. ఇందులో రద్దీ ఎక్కువగా వుంటున్నది. మరికొన్ని బోగీలు ఏర్పాటు చేయాలని పౌరులు కోరుతున్నారు. అంతేగాక గుంటూరునుంచి హైదరాబాద్‌కు సరాసరి ఎక్స్‌ప్రెస్ నడిపినట్లయితే ప్రయాణికులకు సౌకర్యం కలుగడమేగాక రైల్వేవారికి మంచి ఆదాయం లాభాలు. పూరీ—మద్రాస్ ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 1 వ తేదీనుంచి గుంటూరు, తీరప్రాంతంగా మళ్ళిస్తున్నారు.—సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌వలె పూరీ—మద్రాస్ ఎక్స్‌ప్రెస్‌ను గుంటూరుమీదుగా మళ్ళిస్తే, గుంటూరును పెయిల్ మార్గానికి కలిపినట్లు కాగలదని, కనుక రైల్వే వారికి ప్రయాణికులు కూడా సౌకర్యం పొందగలరని ప్రజలు భావిస్తున్నారు.

—:o:—

కాశ్మీర్ ఉపసభాపతి

జమ్మూ, మార్చి 28 : కాశ్మీర్ ఉపసభాపతిగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ చున్నీలాల్‌శర్మ నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

పంజాబ్ హర్యానా చిన్న రైతులపై శిస్తులురద్దు

ఐదు ఎకరాల లోపు వారిపై మినహాయింపు

చండీగఢ్, మార్చి 28—

పంజాబు, హర్యానా రాష్ట్రాలలో అయిదు ఎకరాలు, అంతకు లోపు భూ వసతులపై శిస్తులను ఆ రాష్ట్రాలలోని కాంగ్రెసేతర ప్రభుత్వాలు రద్దుచేశాయి.

హర్యానా ఆర్థికమంత్రి శ్రీ మూల్‌చంద్ 1967—68 తాత్కాలిక బడ్జెట్టును 8.65 లక్షల లోటులో ప్రవేశపెడుతూ వ్యవసాయాభివృద్ధికి అధిక ప్రాధాన్య మివ్వడానికిగాను అయిదు ఎకరాలలోపు కమతాలపై శిస్తులను మినహాయిస్తున్నట్టు ప్రకటించారు. పేదరైతులను దృష్టిలోపుంచుకొని తమ ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చిందనిచెప్పారు వెల్ఫేర్ ఇరిగేషన్‌లు, గోట్టపు బావులక అధిక ప్రాధాన్యాలు యివ్వగలమని కూడా ఆయన చెప్పారు.

పంజాబులో

పంజాబు ఆర్థికమంత్రి డాక్టర్ లాగ్‌దేవ్ ప్రకాశ్ 1967—68 తాత్కాలిక బడ్జెట్టును ప్రవేశపెడుతూ అన్ని రాష్ట్రాలలోకి పంజాబులో పన్నుభారం హెచ్చుగా వున్నదనిన పేదూరలకు సహాయంగా కొన్ని పన్నులమినహాయింపు చేస్తున్నామని చెబుతూ కింది ప్రతిపాదనలు ప్రకటించారు.

1. అయిదు ఎకరాలు, అంతకులోపు భూ వసతి అనేది భూమి శిస్తులను, దానిమీద ఏర్పరిచేటి భూమిశిస్తులను రద్దుచేయడం అందవల్ల పంచాయితీలకు లాగల సొమ్మునిలక్ష్మ ప్రభుత్వం భర్తీ చేస్తుంది. ఈ మొత్తం 66 లక్షల రూపాయలుగా అంచనా వేశారు. (2) పంచాయతీ సమితులు, ఇతర స్థానిక సంస్థలు విధించే వృత్తిపన్నులు రద్దు. ఈ సొమ్మును కూడా రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేస్తుంది. ఇది రూ. 35 లక్షలు, (3) వ్యాపారులు, ఉద్యోగులు పగ్గిరాంమీద విధించే వృత్తిపన్నులు రద్దు. ఇందువల్ల రెవిన్యూ భాగాలు నష్టం రూ. 40 లక్షలు. (4) రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థలు విధించే అస్తి పన్ను, ఇంటి పన్ను తీసివేయగా రావలసి ఆదాయం 126 లక్షల రూపాయలు. వీనమోయింపువల్ల రాగల నష్టం అంచనా వేయలేదు. (5) భూములపై అభివృద్ధి పన్నుల పునఃపరిశీలన ప్రభుత్వంలో అందరోను సమానవిశ్వాసాన్ని, ప్రజా పరిపాలన శాఖలో వ్యయకర్తవానికి కూడా కొన్ని సూత్రాలను అర్థికమంత్రి ప్రకటించారు.

మీకు యింకా బాగా సేవ చేయుటకై

ఐ ఎ సి యిప్పుడు ప్రతి దినము

హైదరాబాద్ నుండి విజయవాడ / విశాఖపట్నంలకు

విమానములను నడుపుచున్నారు. మరియు

హైదరాబాద్ / విశాఖపట్నం నుండి భువనేశ్వర్ / కలకత్తాకు

వారానికి కనీసం మూడు సార్లు ప్రతి సోమ, బుధ, శుక్ర వారములందు యిచ్చుచున్నారు.

వివరములకు మీ సమీపమందలి ఐ ఎ సి ఆఫీసులో సంప్రదించండి

ఇండియన్ ఎయిర్‌లైన్స్

నిజలింగప్ప నిర్ణయాలు: పార్టీలో తీవ్ర అధిక్షేపణ

శాసనసభాపక్షం కార్యదర్శి పదవికి ఎన్నిక

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, మార్చి 29 : మైసూరు కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశం నిన్న ఇక్కడ జరిగింది. ఖాళీఅయ్యిన రద్దు చేయాలని, మద్యనిషేధాన్ని సడలించాలని ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప ఆయన మంత్రివర్గ సహచరులు తీసుకొన్న నిర్ణయంపట్ల శాసనసభాపక్షంలోని మొత్తం 126 మంది సభ్యులలో 60 మంది సభ్యులు తమ తీవ్ర ఆక్షేపణను తెలిపారు.

శాసనసభా పక్షం సమావేశంలో నిన్న ఆశ్చర్యకరమైన మరొక పరిణామం జరిగింది. పార్టీ కార్యనిర్వాహకవర్గం సభ్యులను ఎన్నటలా నామినేట్ చేయకుండా లూపారి ఎన్నిక ద్వారా ఎన్నుకొన్నారు.

కార్యదర్శి పదవికి నల్గురు పోటీ చేశారు. శ్రీ పి.ఎం. దేశాయ్ (బీళ్ళూరు) గెలుపొందారు. ఉప నాయకుడుగా శ్రీ ఎస్. ఆర్. కంటీ ఎన్నికయ్యారు. పదేతక్ ఎన్నికను వాయిదా వేశారు.

మార్చి 31తో ముగిసే శాసనసభ సమావేశాలనంతరం ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప తన మంత్రివర్గాన్ని విస్తరించగలరని తెలుస్తోంది.

నీఫాన్యూస్‌ప్రింట్‌పై ఎక్సైజ్ సుంకం

రద్దు చేయడానికి యోచన

న్యూఢిల్లీ, మార్చి 28 : నీఫా న్యూస్‌ప్రింట్ పై మెట్రిక్ టన్నుకు 50 రూపాయల చొప్పున విధిస్తున్న ఎక్సైజు సుంకాన్ని రద్దుచేసే ప్రతిపాదన అంటుకు పరిశీలనగా దిగుమతి చేసుకొనే న్యూస్‌ప్రింట్‌పై పన్ను విధించే ప్రతిపాదన ప్రభుత్వం పరిశీలనలో కలదని వాణిజ్యశాఖామంత్రి శ్రీ కె. కె. షా రాజ్యసభలో శ్రీ రాంధింగ్‌కు సమాధానంగా చెప్పారు. త్వరితంగా నిర్ణయం చేయడానికి పూర్తి కృషి జరుగగలదన్నారు.

టోకెన్‌లు లేవు...

విసుగుతో వేచియుండనక్కర్లేదు...



మీ చెక్కునకు తక్షణం రొఖం లభించును



మా సులభమైన అపురూప టెల్లర్ పద్ధతిక్రింద

పంజాబ్ నేషనల్ బ్యాంక్

ఉత్పత్తి—స్వశక్తిపై నిలబడడానికి ఒకే ఒక మార్గం

PR-PNB-4625 T.

పుష్కలమైన పంటలకు రైతుకు మిత్రుడు...

బ్రౌన్ బోవెరి మోటార్స్



వ్యవసాయపు అవసరాలను తీర్చుకోనండి

ప్రత్యేకతలు :

- ఉన్నత నాణ్యపు ప్రమాణాలు.
- నిరాటంకంగా పనిచేస్తుంది.
- పూర్తిగా ఆధారపడదగ్గది.

ఇతర లాభాలు :

- అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణ్యంగా తయారు చేయబడినది.
- బలమైనది, కుదుపుపట్టనిది, చూడ సౌందర్యవంతమైనది.
- వివిధ ఆకారాలలో వివిధ విధాలుగా తోడింపజేయడానికి.
- అనువుగా దొరుకుతుంది.
- దీనిమీద ఖర్చు స్వల్పం.

ఉత్పత్తిదారులు :

హిందుస్తాన్ బ్రౌన్ బోవెరి లి:

బొంబాయి . న్యూఢిల్లీ . కలకత్తా . బెంగుళూరు . హైదరాబాద్ . మద్రాస్ . కాన్పూర్.

ఆంధ్రప్రదేశ్‌లో అనుమతి పొందిన డీలర్లు :

మెస్సర్స్ : నేషనల్ ఇంజనీరింగ్ కం. (మద్రాస్) ప్రైవేట్ లిమిటెడ్.,

1-B, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. టెలిఫోన్ నెం. 74451

గంటల పంచాంగం

శ్రీరాజభవనాము సం. పుష్కర బ. పంచమి 1967 సం. మార్చి 30 గురువారం గురు. పంచమి: సా. 5.0, అన. రాధ: సా. 6.42, వర్జ్యం: రా. 12.7 మొ. 1.40 వరకు.

1967 వ సం. మార్చి 31 శుక్రవారం శుక్ర. షష్ఠి: వ. 5.26, జ్యేష్ఠ: సా. 5.55, వర్జ్యం: రా. 1.54 మొదలు 3.30 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నరవర యప్రియము తన మనందునకగు దా
నొరులకు నది సేయకునికి
పరమాణము పరమ ధర్మ పథములకెల్లన్
(మహాభారతము)

శ్రీరాజభవనాము సం. పుష్కర బ. పంచమి: గురువారం

వియత్నాంపై థాంట్ ప్రతిపాదన

—:o:—

వియత్నాంలో శాంతి సాధనకుగాను సమితి కార్యదర్శిచేసిన ఇటీవలి ప్రతిపాదనను బ్రిటన్, అమెరికా మొదలైన దేశాలు ఆమోదించాయి గాని ఉత్తర వియత్నాం ఆమోదించిన జాడ కన్పించడం లేదు.

ఆ దేశం ఆ ప్రతిపాదనలను తిరస్కరించింది. ఆ దేశం దృష్టిలో ఈ ప్రతిపాదనలు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా లేవు. పైగా ఈ వ్యవహారంలో సమితి ప్రమేయం గూడా ఆ దేశానికి ఇష్టం ఉండి ఉండదు. ఈ వియత్నాం సమస్య యొక్క చరిత్రలో అమెరికావారు చాలా సార్లు సమితి ప్రమేయాన్ని తెచ్చిపెట్టడానికి ప్రయత్నం చేశారు. కాని ఆ ప్రయత్నం ఫలించిరాలేదు అందుకు. ఉత్తర వియత్నాం ఒక్కటేగాక చైనాకూడా చాలా వరకు కారణం అని చెప్పవలసి ఉంది. సమితి అంటే చైనాకు ఉన్న వైముఖ్యాన్ని గురించి వేరే చెప్పవలసిన అవసరం లేదు. ఒక్కొక్కప్పుడు సమితికి ప్రతిగా వేరే ప్రపంచ రాజ్య సంస్థను నెలకొల్పడానికి కూడా కమ్యూనిస్టు చైనా ఒక విధమైన ప్రయత్నం చేసి ఉంది మరి చైనా అంటూ లేకుండా ఉ వియత్నాం సమస్య పరిష్కారం కాదు. చైనాకేగనుక, ఈ సమస్య పరిష్కారం కావాలని ఉంటే అది ఎప్పుడో పరిష్కారం అయి ఉండేది అసలు ఈ సమస్యే ఏర్పడి ఉండేదికాదు అందువల్ల ఉత్తరవియత్నాంను ఉద్ధృతంగా ఉండేటట్లు తగిదన్ని పద్ధతులో వ్యవహరిస్తున్న రష్యా నుకూడా చైనా అన్ని విషయాలతోపాటు ఈ విషయంలో కూడా దుయ్యబడుతున్నది అసలు ఈ వియత్నాం సమస్యను రష్యాతో తాను వాగిస్తున్న సిద్ధాంత వివాదంలో భాగంగా చైనా దూరాందించుకు కూర్చుంది ఈ విషయం మనస్సుకు ఎక్కితేనే గాని ఈ వియత్నాంసమస్యలో ఉన్న అసలు రహస్యం అర్థంకాదు.

ఇప్పుడు సమితి కార్యదర్శి ప్రతిపాదనలపట్ల వియత్నాం నైఖరిగా చెప్పబడుతున్న పద్ధతిలో ఈ విషయం అభివ్యక్తం అవుతున్నది అదేగాక శ్రీథాంట్ ప్రతిపాదనలలో ఉత్తర వియత్నాం పెడుతున్న షరతులకు అనుకూలమైన అంశాలు అట్టే [illegible] విషయాలు [illegible] యుద్ధ పరిమాణను [illegible] ఈ ప్రతిపాదనలు వాంఛిస్తున్నాయి అయితే ఆ యుద్ధవిరమణ ఎట్లా జరగాలి అన్న సమస్య ఉంది అమెరికా వారు అందుకు సంబంధించిన వివరాలను గురించి తక్షణం మంతనాలకు దిగడానికి సిద్ధంగా ఉన్నాము అంటున్నారు ఈ ఒక్క వివరాల విషయమేగాక ఈ యుద్ధ విరమణను పర వేషీంపడం అన్న సమస్యకూడా ఉంది. ఈ విషయాన్ని ఈ యుద్ధ విరమణ తర్వాత ప్రారంభం కావలసిన్న మంతనాలలో చర్చించవచ్చు సనుకున్నా, అసలు మంతనాలు అంటూ ప్రారంభం కావడానికిమార్గం ఏమిటన్నది తిరిగి సమస్య అయిపోయింది. అమెరికా గనుక ఉత్తరవియత్నాంపై విమాన దాడులను ఆపివేస్తే, కొలది వారాలలో మంతనాలు ప్రారంభం కాగలవని శ్రీ థాంట్ ఇప్పటికీ విశ్వసిస్తున్నారు ఇటీవల రంగూన్‌లో ఆయన ఉత్తర వియత్నాం ప్రతినిధులతో మాట్లాడిఉన్నారు గనుక, వారు ఇచ్చిన భరోసామీద ఆయన ఈ మాట అన్నారనుకుందామా? అమెరికా గనుక విమానదాడులను ఆపివేస్తే ఉత్తరవియత్నాం తాను పెడుతూ వస్తున్న ఇతర మైన షరతులను అన్నింటినీ వదలుకుంటుందా? అట్లా వదులుకునే పక్షంలో ఇప్పుడు యుద్ధ విరమణను గురించి శ్రీ థాంట్ చేసిన ప్రతిపాదనలనే ఆమోదించి ఉండివచ్చు. ఎందుచేత నంటే యుద్ధవిరమణ అనగానే, ఈ విమానాలదాడులు గూడా ఆగిపోవాలిగదా? ఇప్పుడు అమెరికా ఈ ప్రతిపాదనలను ఆమోదించింది అంటే విమానాల దాడుల నిలుపుదలకు కూడా ఆమోదిస్తున్నదనే అర్థం ఏర్పడిదం లేదా?

వియత్నాంలో యుద్ధం ముగియడం. అద్భుత శాంతి ఏర్పడటం మొదలైన పనులు జరగాలని అంతా వాంఛిస్తూనే ఉన్నారు. ఈ యుద్ధం ఆగకపోతే అందువల్ల విపరీత పరిణామాలు సంభవించగలవని శ్రీ థాంట్ చెబుతున్న మాటలతో గూడా ఏకీభవించవచ్చు కాని ఆ యుద్ధాన్ని ఆపడం ఎట్లా గన్నదే ఇప్పుడు సమస్య అయిపోయింది. ఇంతవరకు దాన్ని ఆపడానికి బహు ప్రతిపాదనలు వచ్చాయి తటస్థ దేశాల ప్రతిపాదన వచ్చింది. పోప్ ప్రతిపాదనలు ఉన్నాయి శ్రీమతి గాంధీ ప్రతిపాదనలు లేకపోలేదు బ్రిటిష్ ప్రతిపాదనలు కూడా ఉన్నాయి అమెరికా ప్రతిపాదనలు సమితి కార్యదర్శి శ్రీ థాంట్ కూడా తమ ప్రతిపాదనలు చేశారు గాని వీటిలో వేనివల్లనూ యుద్ధం ఆగడం లేదు. ఇందుకు కారణం ఏమిటి? ఇప్పటికే చైనా విషయం ప్రధానం అవుతున్నది ఒక వేళ ఉత్తర వియత్నాం ఈ యుద్ధాన్ని ఆపడానికి సిద్ధపడినా, చైనా అందుకు కూడా అడ్డు పెడుతుందని చెబుతున్న వాళ్లుఉన్నారు ఇట్లా ఈ సమస్య అత్యంతమే జటిలమై, పరిష్కారం దుస్సాధ్యం అయిపోతున్నది. మరి ఈ సమస్య పరిష్కారం కాని పక్షంలో ఒక ఆసియా లోనేగాక, అఖిల ప్రపంచము లోను శాంతికి భంగకారులు కాగల పరిస్థితులు ఏర్పడవచ్చు అందుకే శాంతి కాముకులైన అందరూ ఈ సమస్యయొక్క పరిష్కారంకోసం కృషి చేస్తున్నారు ఇప్పుడు కాకపోయినా రేపైనా వీరి అందరి కృషి సలిందకపోదన్న ఆశే మనకు నేడు భవిష్యత్తు ఆధారపడిఉంది.

సమస్త విషయాలపై విజయవాడ కాశాలు

రెండు దేశాలమధ్య వాణిజ్యం జరుగుతున్నప్పుడు వ్యాపార సౌలభ్యం కోసం ఆ రెండు దేశాలు ఒకటిగా చేరవచ్చును. ఏ రెండు దేశాలైనా అలా ఒకటిగా చేరాయంటే వుభయ దేశాలకు తప్పక ప్రయోజనం కలుగుతుందనే విశ్వాసంతోనే అవి అలా చేరివుంటాయి.

అయితే వుభయదేశాలకు సరిసమానమైన లాభాలు రాకపోవచ్చును. ఎందుకంటే ఒక దేశానికి ఇచ్చుకోగల దేశానికి ప్రయోజనకరాలు కన్పించి వుండవచ్చును. కాని తిరుగుచున లాభాన్ని పొందే దేశానికి అవసరం ఏమీ రాకపోవడం కన్నా ఎంతో కొంతిరావటం ఎయోనేకదా. సమిష్టి మిణులు, స్వేచ్ఛా వ్యాపార ప్రాంతాలు, కస్టమ్స్ సమాఖ్యలు మున్నగు వాటికోసం యిలానే జరుగుతున్నది.

ఇటువంటి ఆర్థిక సహకార సంఘాల సమిష్టి చర్య తీసుకోవటం 1935 వ సంవత్సరం తర్వాత ప్రారంభమైంది. అంతకు ముందు కోటాల్లో వలసలుగా వున్న దేశాలను స్వేచ్ఛావ్యాపార ప్రాంతాలు చేసుకున్నారు. ఇందుకు బ్రిటిష్ సామ్రాజ్యం ఒక ఉదాహరణ. నేడు తమ దేశాల మధ్య వ్యాపారాన్ని సులభతరంచేసుకోవడానికి పరకలు వేసుకుంటున్న దేశాలు

శ్రీ అలెక్ చార్లీ

వున్నాయి. వాటికన్నా సమిష్టి మిణులనిచ్చే టుకు పరకలు వేసుకోవటం ఎక్కువగా వున్నది. కాని ఆవరణ తర్వాతను తగినంతగా తీసుకోవటం జరిగింది. ముఖ్యంగా యూరోప్‌లో, మనందరిలాంటి కొన్ని పాలనా లను నెట్టుకోవ్రపు ఈ పాటాలతో మనకు ఒక పద్ధతుకు జవాబు చెప్పటానికి ఎక్కువ గరం. ఆ పద్ధతుంది—"ఎటువంటి దేశాలు, ఎటువంటి పరిస్థితులలో, ఎటువంటి చర్యను తీసుకుంటే విజయం లభించి అవకాశాలు ఎక్కువగావుంటాయి?" మొదట మనం అందులో దాన్ని కోవలసిన అవరోధాలు ఏమిటో పరిశీలిద్దాం.

వ్యాపారానికి అవరోధాలు: ఏన్ని అవరోధాలు సహజమైనవి— ఏటికీ ఏ దూరం ఒకటి. సరుకులను చాలా దూరానికుపయోగించటి అమ్మకం పై లాభం గిడించాలంటే. ఆసరుకులకు అక్కడ బాగా గిరాకీ వుండాలి వాటిని చౌకగా ఉత్పత్తి చేయాలి. (పనంచ పంచిలా వున్న ఎన్నెన్నో సమస్యలు కాని వ్యాపారానికి ఉంటున్న క్రొన్నెలవోధాలు సహజమైనవి కావు. అవి సమస్యలు, ఆంక్షలు కోటాలు, భాషలు, కరెన్సీలకు సంబంధించిన చిక్కులు, 'పనిచేసే పద్ధతిలో తేడాలు ఈలవాంటి రాసు తొలగించి కోటాలకి ఎంతకన్న అవుతుందంటే వచ్చేలాభంకాస్తా చెల్లు అవుతుంది. "కస్టమ్స్ లదిగాలాల తోనే ఆర్థిక మంత్రిత్వ శాఖతోనూ ఎంతో గొడవ పడవలసి వస్తుంది కొద్దిపరకు ఎంపిలు టం కూడా దండుగ పని అనిపిస్తుంది. "అని అనేకమంది ప్రముఖ వ్యాపారులు అభిప్రాయపడుతుంది. ఇది ఫరక్కాబరాజ్ ప్రాక్టికల్ చేసిన ఇర్పు.

—:o:—

భారత్‌కు పి. ఎల్. నిధులు 1966-67 లో రు. 350 కోట్లు

న్యూఢిల్లీ, మార్చి 28: పి. ఎల్. 480 నిధులనుంచి 1966—67 లో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకోసం భారతదేశం లభ్యం అయిన అమెరికా ప్రభుత్వ ఋణాల మొత్తం రు. 350 కోట్లు అయింది. అమెరికా సహాయ సంస్థ తాత్కాలిక డైరెక్టరు శ్రీ విలియం కార్టర్ బర్, పై ఋణంలో భాగంగా రు. 163.6 కోట్లకు ఒక చెక్కును ఆర్థికమంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ. టి. బంబావాలేకు నేడు అందజేశారు. రు. 186.4 కోట్లు యీనెలారంభంలో అందజేయబడింది.

కొద్దిరోజులక్రితం, సంతకం చేయబడిన రు. 288 కోట్ల ఋణ ఒప్పందంలో భాగంగా నేటి చెక్కు అందజేయబడింది. మిగిలిన రు. 125 కోట్లు వచ్చేసంవత్సరం అందజేయబడుతుంది.

—:o:—

రాజస్థాన్. గోవాల తాత్కాలిక బడ్జెట్లు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 28: రాష్ట్రపతి పాలనలో ఉన్న గోవా, రాజస్థాన్ రాష్ట్రాల తాత్కాలిక బడ్జెట్లను లోక్‌సభ నేడు ఆమోదించింది.

రాజస్థాన్ తాత్కాలిక బడ్జెట్ — రు. 90,48,98,000 మేరకు ఉన్నది. 1966—67 సంవత్సరానికిగాను గోవా, రాజస్థాన్‌లకు సంబంధించిన అనుబంధ పద్దులను కూడా సభవారు ఆమోదించారు.

వీటితాలూకు ద్రవ్యవినియోగం బిల్లులన్నీ సభవారి ఆమోదం పొందాయి.

—:o:—

ఫరక్కా బరాజ్ పై చేసిన అదనపు ఖర్చు దర్యాప్తు జరపాలని పి. ఎ. సి. సూచన

న్యూఢిల్లీ, మార్చి 28: 1964—65 సంవత్సరంలో బహుళార్థ సదీసరకం పెట్టుబడి ఖర్చు రు. 6.13 కోట్లు మేరకు ఎటువలు పెరిగింది? పరిశీలించి, అందుకు బాధ్యులెవరో నిర్ణయించాలని పబ్లిక్ అకౌంట్సు సంఘం, లోక్‌సభకు నేడు సమర్పించిన తన 69 వ నివేదికలో సూచించింది.

ఖర్చుపై తగిన అదుపు లేకపోవడాన్ని ఈ అదనపు ఖర్చు సూచిస్తున్నదని పబ్లిక్ అకౌంట్స్ సంఘం అభిప్రాయపడింది. ఇది ఫరక్కాబరాజ్ ప్రాక్టికల్ చేసిన ఖర్చు.

—:o:—

బొగ్గు పరిశ్రమ: ప్రభుత్వ విధానం

న్యూఢిల్లీ, మార్చి 28: జపుగి బిల్లులలో వారాంతపు సెలవుదినంకాక వారంలో పనిరోజు బిల్లులు మూసివేతకు జారీచేయబడిన ఆర్డినెన్స్‌స్థానే ఒక బిల్లు లోక్‌సభలో చర్చకు వచ్చినప్పుడు ప్రభుత్వ అధికారి ప్రభుత్వ విధానం ప్రకటించబడుతుంది అని తెలుస్తోంది. వత్తి సమ్మెలను నిర్వీర్యమొనర్చటంకోసం వారాంతపు సెలవుదినంకాకుండా వారానికొక్క రోజు మూసివేత ఉద్దేశించబడింది.

వత్తి సరసమైన ధరలకు లభ్యం కాకపోవటంతో పరిశ్రమ "సంక్షోభపరిస్థితి" ఎదుర్కొంటున్నదని అని జపుగి పారిశ్రామికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పాల ఉత్పత్తిదార్లకు హెచ్చు రేట్లు

సంయుక్త సమావేశం నిర్ణయం వివరాలు

విజయవాడ, మార్చి 28— ఇటీవల హైదరాబాద్‌లో వ్యవసాయశాఖమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, పాల ఉత్పత్తిదార్లసంఘ ప్రతినిధులతోను, ప్రభుత్వ అధికారులతోను జరిపిన సంయుక్త సమావేశఫలితంగా గేదె పాలకు, ఆవుపాలకు కొన్నుకాతం పట్టి యీ క్రింద ఉదహరించబడిన రేట్లు నిర్ణయింపబడాయి:

గేదె పాలు

4.5 నుండి 5కు 50 పైసలు, 5నుండి 5.2కు 64 పైసలు. 5.3 నుండి 5.5కు 70 పైసలు. 5.6నుండి 5.8కు 82 పైసలు. 5.9నుండి 61కు 88 పైసలు. 6.2నుండి 6.5కు 94 పైసలు. 6.5 నుండి 6.7కు 1.00. 6.8నుండి 7కు 1.00, 7.1నుండి 7.3కు 1.12, 7.4 నుండి 7.6కు 1.18 7.7నుండి 7.9కు 1.24, 8.0—139 పైసలు నిర్ణయింపబడింది.

ఆవు పాలు

3 నుండి 3.5కు 5 పైసలు, 3.6 నుండి 3.9 కు 85 పైసలు, 4 నుండి 4.5కు 90 పైసలు నిర్ణయింపబడ్డాయి.

ఈ కొత్త రేట్లు ఏప్రియల్ 1వ తేదీ నుండి అమలులోకి వస్తాయి.

పాల ఉత్పత్తిదారుల తరపున శ్రీయుతులు ఎన్నేని వెంకటరత్నం (అధ్యక్షులు), పర్వత నేని వెంకటరత్నం (కార్యదర్శి), వల్లభనేని రంగయ్య (కోశాధికారి), పిన్నమనేని కోటేశ్వరరావు (కృష్ణా జిల్లా పరిషత్ అధ్యక్షులు), కాకాని వెంకటరత్నం, అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, కృష్ణాజిల్లాలో శాసనసభ, శాసనమండలి సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వం తరపున శ్రీయుతులు పి. ప్రభాకరరావు (పాల కమిషనరు), డా. పి. కృష్ణారావు (పశు డైరెక్టరు), డా. డి. వంజీవ రెడ్డి (డిప్యూటీ డైరెక్టరు) పాల్గొనారు.

ఉత్పత్తిదారులకు రేటు హెచ్చింపు, విక్రయ రేటు హెచ్చించకుండా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి ఉభయులకు న్యాయంగా, సక్రమంగా వ్యవహరించినందుకు ఎంతో హర్షించి వారిని అభినందిస్తున్నాము అని పాల ఉత్పత్తిదారుల సంఘ ప్రతినిధి శ్రీ చావల్ల వెంకటసుబ్బారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

—:o:—

త్రాగివచ్చిన ఓటర్లు

శ్రీ మాల కొండారెడ్డి వెల్లడి

హైదరాబాద్, మార్చి 28: మద్యనిషేధం అమలులో వున్న ప్రాంతంలో గత ఎన్నికలలో ఒక పోలింగ్ కేంద్రంలో వెయ్యి మంది వోటర్లు తాగి వోటు చేయుటకు వచ్చారని, వారంతాకూడా బ్యాలట్ పత్రాలపై ఏవి, గుర్తు పెట్టకుండా యథాతథంగా వేసినట్టు తర్వాత శ్రీ కిడింగు ఆంజనేయులు తెలియచేశారని నేడు శాసనసభలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ మాల కొండారెడ్డి పేర్కొన్నారు.

తాత్కాలిక బడ్జెటుపై చర్చ సందర్భంగా ఆయన మద్యనిషేధం రద్దుచేయాలనిగట్టిగా కోరుతూ, మద్యనిషేధ అమలు అధికారి నెలకు ఆదాయం రు 20 వేలనుంచి రు 25 వేల నరకు పుంటుందని, మద్యనిషేధం రద్దు చేయటం యుక్తం అని అన్నారు.

(ఫోరం పబ్లిక్ సిరీస్)

రైల్వే ఉద్యోగాలకు కొత్త నియామకాలు నిలుపుదల

మంత్రి శ్రీపూనాచా ప్రకటన: తాత్కాలిక బడ్జెట్ కు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 28: రైల్వే ఉద్యోగాలకు కొత్తవారిని రిక్రూట్ చేయడాన్ని నిలిపివేయాలన్న నిర్ణయం జరిగిందని ప్రస్తుతం తలపెట్టిన కొత్త ఏర్పాటులో మిగులు తేలగల సిబ్బందిని వివిధ స్థానాలలో వినియోగించుకోనగలరని రైల్వేమంత్రి శ్రీ పూనాచా నేడు పార్లమెంటులో ప్రకటించారు.

ఈ విధంగా సిబ్బంది తగ్గింపు చిక్కులను తొలగించాన్ని యోచన జరిగిందనికూడా ఆయన అన్నారు.

తాత్కాలిక రైల్వే బడ్జెటును లోక్ సభ నేడు ఆమోదించింది. సూతన సంవత్సరం మొదటి నాలుగు నెలలోను 448 కోట్ల రూపాయల మేరకు ఖర్చు కాగలదని ఈ బడ్జెట్‌లో అంచనా వేయబడింది. బడ్జెట్ తుది అంచనాలు మే నెలలో పార్లమెంటుకు సమర్పించబడగలవు.

రైల్వే మంత్రి శ్రీ సి. ఎం. పూనాచా బడ్జెట్‌పై చర్చకు సమాధానమిస్తూ ప్రయాణికుల ఛార్జీలు, రైల్వే రవాణా ఛార్జీలు పెంచాలని తలపెట్టినదీ, రేపిటి తాత్కాలిక బడ్జెట్‌లో సూచించాల్సిన విషయాన్ని తిరస్కరించారు.

1966—67 సంవత్సరానికి 45.75 కోట్ల రూపాయల మేరకు అనుబంధపు పద్దులను కూడా సభ ఆమోదించింది.

శ్రీ పూనాచా మాట్లాడుతూ లోటు బడ్జెట్ అంచనా కారణంగా రైల్వేఛార్జీలు పెరుగుతున్నాయని సభ్యులు భావిస్తున్నారని, రైల్వేల నిర్వహణ సామర్థ్యంలోనూ కలుగకుండా పొదుపు ద్వారా అంతకన్నా పూర్తిగా ఉద్యోగులకు కృషి అవుతుందని తేలుకుపోయి) గిరాకీవుండే ప్రాంతం స్థిరంగా వున్నది. వివిధ కాలమధ్య వ్యాపారానికి వున్న అవరోధాలను తొలగిస్తే వీటిలమ్మకాన్ని మరికొంత పెంచవచ్చును. లాభం స్వల్పంగా వుండే వస్తువులకు కూడా విస్తారమైన ప్రాంతంలో గిరాకీవున్నది. అవరోధాలు వున్నందువల్ల వి శ్రమవస్తువులలో దిగుమతులు ఉంత పరికరాలు, ప్రత్యేక విషయపరిజ్ఞానం విషయంలో వ్యాపారం చాలా తక్కువ. వుంటున్నది. వీటిని తొలగిస్తే మరో లక్షలకోట్ల పెట్టి అన్ని దేశాలలో వీటి అమ్మకం పెరుగుతుంది. వస్తువుల అమ్మకంలో దేశాలమధ్య పోటీవున్నట్టు కనబడుతున్నది. పైకికనబడుతున్న తపోటీ ని వహకారానికి పెద్ద అవరోధంగా లెక్కలెట్టబోవడం.

దక్షిణ అమెరికాలో స్వేచ్ఛావ్యాపార ప్రాంతాన్ని ఏర్పాటు చేయటానికి ప్రయత్నాలు జరిగాయి. ఆర్థికరంగంలో స్వేచ్ఛగా పక్క కమంగానికతోటి ఆర్థిక సహకారం తీవ్రంగా దెబ్బతింటుందనే పాటాన్ని మనం ఏనినుండినేర్చుకోవచ్చును. దక్షిణఆఫ్రికా ప్రత్యేకాధికారంతోటి ఇబ్బందిపడుతున్నది. ధరలు సమానత్వం పెరిగినవి నాయి. ఇటువంటి పరిస్థితుల్లో స్వేచ్ఛా వాపార పథకంలో చేరేవి కి కూడా, ఇతర అవరోధాలిన్నిటిని తొలగించ వ్యవస్థకి లభించాల్సి రావలసినదే ఇదు ందనే సమస్యకం వుండదు. ఉన్నట్టుండి హఠాత్తుగా దక్షిణ ఆఫ్రికా ప్రత్యేకాధికారం పోయి అన్ని దేశాలతో వర్తకం చేయడం మొదలుపెట్టిన దమ్ములో మనం ఇంకా వస్తువులతో ఈ పోటీకి నిలవలేకపోతే ఈ పరిస్థితుల్లో మనకు ఇంకా ఎక్కువ నష్టం కలుగుతుంది. ఇదివరకే ఇతర దేశాలు ఈ విధంగా ఆలోచించి ఆ పనిచేశాయి. ఇప్పుడు మనం ఆలోచించి ఆ పనిచేయవలసి వస్తుంది. ఇదివరకే ఇతర దేశాలు ఈ పనిచేశాయి. ఇప్పుడు మనం ఆలోచించి ఆ పనిచేయవలసి వస్తుంది. ఇదివరకే ఇతర దేశాలు ఈ పనిచేశాయి. ఇప్పుడు మనం ఆలోచించి ఆ పనిచేయవలసి వస్తుంది.

ఈ అవరోధాలలో పెట్టుబడికి అడ్డంకులు వున్నాయి. ఎగుమతులకు అదనపు యాన్ని సంపాదించుకోవలసిన అవసరం వుంటుంది. కాని మొదటి కారణం. అందుకు ఒకటికొటి ఏనలు తమ జీవన ప్రమాణాన్ని నిలబెట్టుకోవాలని కూడా వుంటాయి, సరుకు ఎలాగో పనిలేక ఉంటున్నారు అని ఆలోచిస్తున్నారు). సమిష్టి మిణులో పాల్గొన్న దేశాన్నీ తమ పాపిష్ట జీవన ప్రమాణాలను సరిసమానం చేయటానికి పిడ్డపడినప్పుడు మాత్రమే సమిష్టి మిణులను గురించి ఆలోచించ వచ్చును. ఇది మనం నెమ్మదిగా మొదటి పాఠం. జీవన ప్రమాణాలను సరిసమానం చేయాలంటే దాని అర్థం పేదదేశం పైకి ఎదగాలి, వుంటే ధనిక దేశం కాలు జారి కిందకి కూర్చోవాలి. కాబట్టి సమిష్టి మిణి ఈనాడు పని చేయటం లేదంటే అందుకు కారణం తక్కిన, సంపన్న వున్న దేశాలు బలహీనపడినవి, నిర్మాణక దిశాలను మాని అగ్రరాజ్యం పడటం, నిర్మాణక దిశాలను ధనిక దేశాలను మాని భయపడటం—ఇలా జరగటం వల్లనే ఆ ఎత్తుగడల్ని చిన్నాభిన్నమైపోయాయి.

ఐరోపా సమిష్టి మిణిలో కూడా దాని చిట్టా వరకు ఆట్లాంటిక్ సమిష్టి మిణిగా విస్తరించి చేయాలనే సూచన ఒకటి వున్నది. ఈ సూచన తూసి ఎత్తిన యూరోయన్ రాజ్యాల వారు అదురుకుంటున్నారు. పరిశ్రమ, వ్యవసాయం ఈ రెండు రంగాలకు ఎదిన సరుకులు పోటీవు. వున్న అమెరికా అనుభవాన్ని పరిశీలించి ఇంకేమైనా వున్నదా? అమెరికా మరీ పైనా తిన్నదని, అమెరికా వచ్చి చేరితే తమ గతి అధోగతేనని వీరు భయపడ్డారు.

అందువల్ల కనుక వు మేరలో సమిష్టి మిణులు, ప్రజల జీవన ప్రమాణాలు ఎక్కువ లేనాగా రెండు పాంతాలకు మాత్రమే పరిమితమై వుంటాయి. ఈ సమిష్టి మిణులు విలయ వంతమైనవే ఆ ప్రాంతాలలో ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. ఆ విధం, ప్రపంచం అంతటా ప్రజల జీవన ప్రమాణాలు [illegible] పేద దేశాల స్థితి బాగుపడుతుంది. సమిష్టి మిణిలో పలుదేశాలు ఒకే రకం వస్తువులను అమ్మ చూపటం అనే స్థితి తెచ్చుకోవడం సమిష్టి మిణి వల్ల ప్రయోజనం వుంటుందని ఇటువంటి పరకు భావిస్తూ వచ్చారు. దేశాల పరస్పరం వేర్వేరు వస్తువులను సరఫరా చేసుకోవటం సమిష్టి మిణికి పుత్రమార్గం అదని అన్నారు. కాని యుద్ధానంతరం పనం గడించుకున్న లాభపడం విస్మయాన్ని కల్గించే ఒక పాటాన్ని నేర్పింది. సమిష్టి మిణి విజయవాడి దేశాల్లో వేర్వేరు రకాలకు అందిన వస్తువులని అమ్మాలనే అంశం పైకి కనిపిస్తున్నంత సులభమైనది కాదని తేలింది. అనూచాన కొన్నే ఐరోపా సమిష్టి మిణిలో వున్న దేశాన్నీ ఒకేదారిన వ ఆర్థిక వ్యవస్థలను కలిపివుంటుంది. ఉదాహరణకు ఫ్రాన్సు, జర్మనీ, హాలెండు లో పాలు కాసుకంగా ఎరోసంబంధ దేశాలు (ఈ దేశాలలో వ్యవసాయ రంగం ఎంతో పటిష్టంగా, లాభాలు తెచ్చి పెట్టేదిగా వున్నది. వ్యవసాయరంగం పటిష్టంగా వున్నది.)

కొన్ని పెద్దవస్తువులు (ఉదాహరణకు టేబూకు, పొగాకులు, పిల్లలమంది తినే చమురు, పశుదీపపంచేసే నూనెలు) అంతర్జాతీయ వ్యాపారంలో పోటీగా చెల్లుబడుతున్నట్టు కనబడదు. కాని ఈనాడుకులలో వేర్వేరు రకాలకు (పిల్లకార్లు, పెద్దకార్లు, రంగుచేయబడిన టేబూకులు, చురుగుగా తేలూకుపొడి) ప్రజలు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇదివరకే ఇతర దేశాలు ఈ పనిచేశాయి. ఇప్పుడు మనం ఆలోచించి ఆ పనిచేయవలసి వస్తుంది. ఇదివరకే ఇతర దేశాలు ఈ పనిచేశాయి. ఇప్పుడు మనం ఆలోచించి ఆ పనిచేయవలసి వస్తుంది. ఇదివరకే ఇతర దేశాలు ఈ పనిచేశాయి. ఇప్పుడు మనం ఆలోచించి ఆ పనిచేయవలసి వస్తుంది.

ఉప్పు ఉత్పత్తి లక్ష్యాలు సవరించే అవకాశం

కేంద్రమంత్రి చిన్నారెడ్డి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 28: నాలుగవ ప్రణాళికలో ఉప్పు ఉత్పత్తి లక్ష్యాలను కొన్నింటిని సవరించవలసి రావచ్చునని ఉప్పు మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడిక్కడి పత్రికా విలేఖరులతో యిష్టాగోష్టిగా మాట్లాడుతూ చెప్పారు.

ప్రభుత్వరంగంలోని ఉప్పు ఫ్యాక్టరీలలో బొగారోలోను కూడా పని నిర్ణీత కార్యక్రమం ప్రకారం కొనసాగిపోతున్నదని అయితే నాలుగవ ప్రణాళిక అవసరాలను గాని, లేక మొత్తం మీద ఉత్పత్తి లక్ష్యాన్ని గాని తగ్గించవలసి రావచ్చునని ఆయన అన్నారు.

ఉప్పు పై కంట్రోలు రద్దు చేసే విషయాన్ని పరిశీలించేందుకు ఏర్పడిన కాబినెట్ సంఘం తన నివేదికలోని రెండవ భాగాన్ని కూడా సమర్పించిందనీ, ఆ భాగం యిప్పుడు పరిశీలనలో ఉన్నదని డాక్టర్ చెన్నారెడ్డి వెల్లడించారు. పారిశ్రామిక మంత్రిత్వశాఖ పరిధిలో ఉప్పు మంత్రిత్వశాఖలోను కూడ ఒక సాంకేతికవిభాగాన్ని ఆరంభించాలని ఆ సంఘం సిఫార్సు చేసిందని కేంద్రమంత్రి పేర్కొన్నారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, 1966—67 ఆర్థిక సంవత్సరంలో ఉప్పు ఎగుమతులవల్ల 27 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చిందని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

—:o:—

న్యూఢిల్లీ, మార్చి 28— బ్రిటన్‌లో భారత్ కొత్త హైకమిషనర్‌ను నియమించే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ, త్వరలో నియామకం గురించి ప్రకటన వెలువడగలదనీ నేడు రాజ్యసభలో విదేశాంగమంత్రి ఎం. సి. చాగ్లా తెలియచేశారు.

డాక్టర్ జీవరాజ్ మెహతా మూడేళ్లు ఆ పదవిలో వుండి, గత డిసెంబరు 23వ తేదీన పదవీ విరమణ చేశారు.

ప్రధానిని ఏలా సంబోధించాలి

రాజ్యసభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, మార్చి 28: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అనాలా లేక ఇందిరానెహ్రూగాంధి అనాలా అన్నది సమస్య.

ఈ ప్రశ్నను నేడు రాజ్యసభలో శ్రీభూపేష్ గుప్తా, శ్రీ ఎ. కె. చటర్జీలు ప్రస్తావించారు.

శ్రీ రాజ నారాయణ్ ప్రధానిని ఇందిరా నెహ్రూ గాంధి అని పదేపదే సంబోధించారు. పోటర్ల జాబితాలో ఆమె పేరుఆ విధంగా ఉందన్నారు.

అధ్యక్షుల వారు ప్రసంగాన్ని అక్కడితో కట్టిపెట్టే విధంగా చేశారు. ఎన్నికల సందర్భంగా ఐ. ఎ. ఎస్. విమానంలో శ్రీమతి ఇందిరాగాంధి వర్యటించిన విషయం కూడ చర్చించినప్పుడు ఈ ప్రస్తావన వచ్చింది.

మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా

న్యూఢిల్లీ, మార్చి 28: ఏశాఖ వ్యవహరించుటకని కేంద్రమంత్రి శ్రీసత్యనారాయణ సిన్హా, ప్రధానమంత్రి ఆయా సమయాల్లో కేటాయించే విధులను నిర్వర్తించగలరని ప్రధానమంత్రి రాష్ట్రపతి ఆదేశించినట్టుగా రాష్ట్రపతిభవన్ వెలువరించిన ఒక ప్రకటన తెలియచేసింది.

** దినఫలం **

నూతన వ్యవహారాలు: మార్చి 30 గురువారము—సాయంత్రం గం. 5.0 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. సాయంత్రం గం. 6.42 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు.

31 శుక్రవారము — సాయంత్రం గం. 3.26 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. సాయంత్రం గం. 5.55 వరకు నక్షత్రం మంచిదికాదు. తరువాత మంచిది.

ప్రయాణాలకు: మార్చి 30 గురువారం సాయంత్రం గం. 5.0 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. సాయంత్రం గం. 6.42 వరకు నక్షత్రం మంచిది. (ఆనందయోగంమంచిది.) తరువాత సామాన్యం (కాలదండయోగం సామాన్యం)

31 శుక్ర

కేంద్రం, రాష్ట్రాల మధ్య ఆర్థిక కేటాయింపులలో సర్దుబాట్లు

ముఖ్యమంత్రి విజ్ఞప్తి: విద్య, వ్యవసాయంపై రాష్ట్రాలకు పూర్తి అదుపునకు సూచన

మద్యనిషేధ చట్టం సవరించనున్నట్టు శాసనమండలిలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 28:

ప్రణాళికా పథకాలు సక్రమంగా అమలు జరిగేందుకు కేంద్రం – రాష్ట్రాలమధ్య ఆర్థిక వనరులను పునః కేటాయింపు, సర్దుబాట్లు చేయాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు కోరారు.

అయితే ఈ కేటాయింపులలో సర్దుబాట్లు రాష్ట్రాల వనరులనుబట్టి, దేశ పరిమితులకు లోబడి జరగాలని ఆయన అన్నారు.

కనీసం విద్య, ఆరోగ్యం, వ్యవసాయం నీటిపారుదల, వంటి రాష్ట్రాలకు సంబంధమైన అంశాలలోనైనా కేంద్రం రాష్ట్రాలకి స్వేచ్ఛ ఇవ్వాలని, నీటిపై ఉత్పన్నులకోసం రాష్ట్ర అధికారులు ఢిల్లీ వెళ్లడం మంచిదికాదని ఆయన అన్నారు.

తాను ఢిల్లీలో ముఖ్యమంత్రుల సభలో చెప్పదలుచుకున్నది ఇదేనని శ్రీ రెడ్డి అన్నారు.

కేంద్రం— రాష్ట్రాల సద్భావ పునః సర్దుబాట్లు అవసరమని లేనిచో నిర్వహణ అసాధ్యమని అన్నారు.

ప్రణాళికలలో లోపం ఏమీ లేదని, దేశ ప్రగతికి ప్రణాళికలు అవసరమని అమలులో కొన్ని లోపాలు ఉండవచ్చునని, అయితే ప్రణాళికల వల్లనే ఇంత వరకు జరిగిన అభివృద్ధి సాధ్యపడిందని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రణాళికల అమలులో మనం ఆచరణ పూర్వకమైన వైఖరిని అవలంబించాలని, నీటిని అమలు జరుపడంలో రాష్ట్రాలకు కేంద్రం తగు పాత్రను ఇవ్వాలని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో బడ్జెటుపై రెండు రోజుల చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి పై విధంగా అన్నారు

మద్యనిషేధం రద్దు చేయాలన్న కోర్కెను గురించి ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ, బొంగు సారా తయారీకి వస్తే జరిగేటట్టు చూడడానికి లోపాలను తొలగిస్తూ చట్టంలో సవరణ చేయబడుతుందని ఆయన చెప్పారు. శాసన సభ్యుల సమావేశంలో చట్టానికి సవరణ తీసుకోవలసిందని, అలాటిగా మద్యపానం చేసే వారికి పర్మిట్లు లేకుండా మంజూరు చేసేందుకు అవకాశం కల్పించ బడగలదని ఆయన అన్నారు.

మద్య నిషేధ చట్టంలో లోపాలు ఉండవచ్చునని, కాని అది సమాజంలో బీద వర్గాలకు బాగా తోడ్పడిందని ఆయన చెప్పారు.

జనాభా పెరుగుదలను అదుపులో పెట్టేందుకుగాను ఇద్దరు, ముగ్గురు పిల్లలు పుట్టిన తర్వాత కుటుంబంలో స్త్రీ కానీ, పురుషుడుగాని నిర్బంధంగా కుటుంబ నియంత్రణ (స్టెరిలైజేషన్) అమలు జరపాలని ఆయన అన్నారు. ప్రస్తుత రేటుపై జనాభా పెరిగిన పక్షంలో ప్రణాళికంపై ఎంతటి మొత్తాలు ఖర్చు పెట్టినా ఫలితాలు ఉండవని ఆయన అన్నారు.

పాడుపు చర్యలను గురించి ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ, దుబారా నివారించేందుకు శాయశక్తులా చర్యలు తీసుకొనబడ గలవని, ఎగుమతి ఉత్పత్తులు పెంపొందించడం ద్వారా ఆదాయం పెంపుదలకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకొనగలదని ఆయన తెలిపారు. సంప్రదాయ పూర్వకమైన ఆదాయంతో పాటు కొత్త వనరులను పెంపొందించడం ఎలాగన్న సమస్య కూడా ప్రభుత్వం పరిశీలిస్తూందని, రేవుల అభివృద్ధిని గురించి కూడా పరిశీలిస్తుందని ఆయన చెప్పారు.

మంత్రులు పర్యటనలు తగ్గించుకోవాలని సభ్యులు చేసిన సూచనను గురించి ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ, మంత్రులు పర్యటనలు రద్దు చేసుకొన జాలరని, మంత్రులు నిర్దేశించబడని విధులు నెరవేర్చవలసి ఉన్నందున ప్రజాస్వామ్యంలో పర్యటనలు అవసరమని అన్నారు.

అయితే అవసరం, ప్రయోజనకరం అయిన పర్యటనలు మాత్రమే మంత్రులు చేయగలరని ఆయన హామీ ఇచ్చారు.

తన వనరులను పెంపొందించేందుకు గాను ప్రభుత్వం కొన్ని ''వెన్షేడ్'' బస్సు రూట్లు వేలం వేసే సమస్య పరిశీలిస్తున్నదన్నారు. బస్సు రూట్ల జాతీయీకరణ లెక్కలేనిక్కుంటకు దారి తీస్తుంది. కనుక అది ఆచరణ సాధ్యం కాదని కనుగొన బడిందని ఆయన అన్నారు.

ఆంతకుముందు శ్రీ టి. ఎస్. రామారావు (ఎన్. డి.) చర్చను ముగిస్తూ ప్రభుత్వం వ్యయంలో దుబారా తగ్గించాలని, వివిధ శాఖలలో ఎక్కువగా ఉన్న ఉన్నతాధికారులను తొలగించాలని సూచించారు. మద్య నిషేధం ఏవిధ సంతుంది కనుక దానిని రద్దు చేయాలని కూడా ఆయన కోరారు.

—:o:—

పణాజి, మార్చి 28 : గోవా, డయ్యూ, దామన్ శాసన సభకు చెందిన 30 స్థానాలకు, రెండు లోకసభ స్థానాలకు ఒకరోజు పోలింగ్ నేడు ప్రశాంతంగా సమాప్తమైంది.

కాంగ్రెసు సంస్థ ఎన్నికల కార్యక్రమం

హైదరాబాద్, మార్చి 28: ఈ దినము కార్యక్రమంప్రకారం 1967 వ సంవత్సరపు ప్రదేశ్ కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గం ఎన్నికలు జరుగుతాయి.

1966 వ సంవత్సరపు (1.1.66 నుంచి 30.3.67) కు గల ప్రాథమిక క్రియాశీలక సభ్యుల జాబితా ప్రాథమిక ప్రచురణలో సబార్డినేట్ కాంగ్రెసు సంఘాలు 1.8.67 లోగా జరుపాలి. జిల్లా పరిశీలక సంఘంముందు ఆక్షేపణలు, పాక్కులకు సంబంధించిన అంశాలు 14.8.67లోగా దాఖలు చేయాలి. జిల్లా పరిశీలక సంఘం నిర్ణయాలను 5.9.67 లోగా ఇవ్వాలి.

ప్రదేశ్ పరిశీలక సంఘం వారికి అప్పీళ్లు 19—9—67లోగా జరుగాలి. ప్రదేశ్ పరిశీలక సంఘం నిర్ణయాలు 5—10—67 లోగా ప్రకటించాలి. జాబితా తుది ప్రచురణ 15—10—67, కాంగ్రెసు ప్రాథమిక సభ్యులు బ్లాక్ కాంగ్రెసు సంఘాల ఎన్నికలు 20—10—67, బ్లాకు కాంగ్రెసు సంఘాల అధ్యక్షుల, ఉపాధ్యక్షుల, కోశాధికారుల ఎన్నిక 25—10—67 బ్లాకు క్రియాశీలక సభ్యులచే డి. సి. సి. మెంబర్ల ఎన్నిక 4—11—67, పి. సి. సి. కార్యవర్గం ఎన్నిక 26—11—67, ఎ. ఐ. సి. సి. సభ్యుల ఎన్నిక 26—11—67, కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక 26—11—67.

భూవిశిష్టు సంస్కరణ సమస్య

పునః పరిశీలనలో వున్నదని శ్రీ షిందే ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 28 : భూమి శిస్తు సంస్కరణ యోజన యిప్పుడు పునః పరిశీలనలో ఉన్నదని నేడు లోక్ సభలో ఆహార వ్యవసాయ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిందే తెలియజేశారు.

భూమి శిస్తుకు సంబంధించిన ఆర్థిక సంబంధమైన ప్రతిపాదన సమస్య సాకల్యంగా అన్ని అంశాలూ పరిశీలించిన పిమ్మట గాని రూపొందించ బడవని శ్రీషిందే వివరించారు.

వివిధ రాష్ట్రాలలో భూమి శిస్తు ఎలా ఉన్నదీ పేర్కొని, నాల్గవ ప్రణాళికకు పనరులను సమీకరించుటకు పెద్ద కమతాలు గల రైతుల భూములపై శిస్తు ఎక్కువ ఉండేట్టు సవరించాలని చర్చలలో రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచించిందని ఆయన పేర్కొన్నారు.

ఒక కనిష్ఠ పరిమితికి తక్కువైన చిన్న కమతాలపై శిస్తు లేకుండా చేసి ఎక్కువ భూమి ఉన్న రైతుల భూమి శిస్తు రేట్లపై క్రమంగా సర్‌ఛార్జీలను వృద్ధి చేయాలనే సూచన రాష్ట్ర ప్రభుత్వాలకు చేయటం జరిగిందన్నారు.

—:o:—

ఒంగోలువద్ద భూకంపం

బొంబాయి, మార్చి 28 : బొంబాయికి 810 కిలో మీటర్ల దూరంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలు వద్ద నేడు మధ్యాహ్నం 1—42 గంటలకు ఒక మోస్తరుగా భూకంపం సంభవించినట్టు కొలాబా పరిశోధనాగారం రికార్డు చేసింది.

పారిశ్రామికాభివృద్ధి సంస్థకు రు 4 లక్షలు లోటు

అసెంబ్లీలో నివేదిక సమర్పణ

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 28 :

ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషనుకు 1966 మార్చి 31 తో అంతమైన సంవత్సరానికి 467,000 రూపాయలు లోటు వచ్చింది.

కార్పొరేషన్ వార్షిక నివేదికను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసన సభలో ప్రవేశ పెట్టారు.

25 లక్షల రూపాయల మేరకు పబ్లికాలాని సంపత్తులు మొత్తం మీద కార్పొరేషన్‌కు ఎనిమిది దరఖాస్తులు వచ్చినవి, 13.50 లక్షల రూపాయలు వాటాలలోను, 15.98 లక్షల రూపాయలు యంత్రాల సమకూర్చడానికు వాయిదాల చెల్లింపునకు గాను పెట్టుబడి పెట్టడం జరిగిందని ఈ నివేదికలో పేర్కొనబడింది.

మొత్తం 21 లక్షల రూపాయల మేరకు పెట్టుబడులకు హామీగా కార్పొరేషన్ ఆర్థిక సహాయాన్ని సంజూరు చేసింది. కార్పొరేషన్ ప్రారంభమైన నాటి నుంచి 1966 మార్చి 31 కి కార్పొరేషన్ లూన రూపంలో అందజేసిన సహాయం 371.90 లక్షల రూపాయలు ఉంటుంది.

మొత్తం అయిదు లక్షల రూపాయల పెట్టుబడికి హామీ యివ్వవలసిందిగా ఒక జవుళిమిల్లు దరఖాస్తు పెట్టుకోగా కార్పొరేషన్ ఆర్థిక సహాయం మంజూరు చేసిందనీ, అయితే ఆ దరఖాస్తు ఉపసంహరించుకోబడిందని ఆ నివేదికలో ప్రకటించబడింది.

ఏడాది ఆఖరుకు 195.50 లక్షల రూపాయల మేరకు సహాయానికై వచ్చిన దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. పోతే 135 లక్షల రూపాయల మేరకు మంజూరైన హామీ పత్రాలు ఆయా దరఖాస్తు దారులు ఇంకా ఉపయోగించుకోవలసి ఉన్నది.

రిపబ్లిక్ పార్టీ కంపెనీ వారు దిగుమతి చేసుకున్న యంత్రాలకు, పరికరాలకు, అవసరమైన ద్రవ్యం సమకూర్చుకోవలేక పోయినందున ఆ యంత్రాలు మొదలైన వాటిని సమ్మతి చేసిన వారికి వాయిదాల పద్ధతిన చెల్లింపునకు 15 లక్షల రూపాయలు బుణం కార్పొరేషన్ మంజూరు చేసింది.

బాల్ బేరింగుల ప్రాజెక్టు, గాజు ప్రాజెక్టు హెచ్. టి., ఎల్. టి., ఇన్సులేటర్ల ప్రాజెక్టుల అమలు కోసం పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలను ప్రైవేటు వ్యక్తులతో కలసి కార్పొరేషన్ ఏర్పాటు చేసింది.

—:o:—

శాసనసభలో ప్రతిపక్ష నాయకులు

సభాపతి శ్రీ సుబ్బారెడ్డి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 28: శాసనసభలోని వివిధ ప్రతిపక్ష నాయకుల పేర్లను సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు ప్రకటించారు. కాంగ్రెసు అసమ్మతివర్గీయుల సమ్మతులను బట్టి పెండెంటులలో ఏర్పాటయిన జనకాంగ్రెసునుకూడా ఆయన పేర్కొన్నారు. 24 మంది సభ్యులు గల స్వతంత్ర పార్టీకి శ్రీ జి. లచ్చన్న 10 మంది సభ్యులకి గల విరోధి కమ్యూనిస్టులకు శ్రీ చక్రధర్ చేయ్యూనాయకులుగా వ్యవహరిస్తారు. తొమ్మిదిమంది సభ్యులుగల అతివాద కమ్యూనిస్టులకు శ్రీతరిమెల నాగిరెడ్డి నాయకుడుగా ఉంటారు. ముగ్గురు సభ్యులు గల జనసంఘంకు శ్రీ అన్నదాత మాధవరావు, ఇద్దరు సభ్యులుగల భారత రిపబ్లికన్ పార్టీకి శ్రీమతి బి. ఈశ్వరీ బాయ్‌లు నాయకులుగా వ్యవహరిస్తారు. సంయుక్త సోషలిస్టు పార్టీ తరఫున శ్రీ బద్గల విఠల్‌పిట్టి ఒక్కరే సభ్యులుగా ఉన్నారు.

జన కాంగ్రెసు నాయకులుగా శ్రీ కాబ రామనాథం ఉపనాయకులుగా శ్రీ బి. రత్న సభాపతినిమన్నుకున్నట్టు సభాపతి వెల్లడించారు.

వివరణను కోరుతూ శ్రీ రామనాథం లేవనీసిన అంశాలపై ఇండిపెండెంటు సభ్యులయిన శ్రీ గోపాలరెడ్డి (కొల్లాపూర్) శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి (జడ్చర్ల) లు జనకాంగ్రెసుకు రాజీనామా చేస్తూ రాజీనామా లేఖలను తమకు సమర్పించారని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు. ఫలితంగా జనకాంగ్రెసు బలం 22 కు తగ్గింది.

రాష్ట్రంలో జనకాంగ్రెసు అవతరణ

శాసనసభలో గుర్తింపు

హైదరాబాద్, మార్చి 28 : ఆంధ్రప్రదేశ్ శాసన సభలో 22 మంది సభ్యులతో జనకాంగ్రెసు నేడు అధికార పూర్వకంగా అవతరించింది.

ఈ పార్టీని సభాపతి శ్రీ సుబ్బారెడ్డి గుర్తించారు. జనకాంగ్రెసు వర్గం నాయకుడు శ్రీ రామనాథం సభాపతికి సమర్పించిన జాబితాలోని 25 మంది పేర్లలోను జనకాంగ్రెసులో తమ సంబంధాలు తెగతెంపులు చేసుకొంటున్నట్లు ముగ్గురు సభ్యులు తమకు కలుసుకుని చెప్పారని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

ఇచ్చిన సార్వత్రిక ఎన్నికలలో జన కాంగ్రెసు సభ్యులు ఇండిపెండెంటులుగా ఎన్నికైనారు.

సరిహద్దు భద్రతా అధికారుల మధ్య టెలిఫోన్‌లు

ఢాకా, పాక్ కమాండర్ల నిర్ణయం

అమృత్‌సర్, మార్చి 28 : సరిహద్దు సమస్యలను సమర్థంగా పరిష్కరించటానికి గాను తమ మధ్య టెలిఫోన్ సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని, అమృత్‌సర్‌లోని భారత సరిహద్దు భద్రతాదళం కమాండర్ పాకిస్తాన్‌కు చెందిన వాఘాలోని సట్లజ్ రేంజర్స్ వింగ్ కమాండర్ నిన్న సమావేశమై నిర్ణయించుకున్నారు.

—:o:—

బస్సు దగ్ధమై 16 గురి మృతి

తూర్పు పాకిస్తాన్‌లో దుర్ఘటన

కరాచీ, మార్చి 28 : తూర్పు పాకిస్తాన్‌లోని లక్ష్మీపూర్ వద్ద గత ఆదివారంనాడు ఒక బస్సు బోల్తాపడి అగ్ని ప్రమాదానికి గురి అయినందువల్ల ముగ్గురు పిల్లలతో సహా పదహారు మంది సజీవంగా దహనమైపోయారని, నేడిక్కడ ఒక వార్తాపత్రిక ప్రకటించింది.

తూర్పు గోదావరి జిల్లాలో ధాన్య సేకరణ

నిలువుదల చేయుటకు ఆహార వ్యవసాయ మంత్రుల హామీ

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 28: తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం తాలూకాలోని ఆ చుట్టుపట్ల ప్రాంతాల్లోను అధికారులు సన్నకారు రైతులను నిర్బంధం చేసి, విత్తనాలు రహితంగా కనీసం వారి ఆవసరానికి కూడా వదలకుండా ధాన్యం తరలించుకొని పోతున్నారని కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ యార్ల సూర్యనారాయణమూర్తి నేడిక్కడ ఫిర్యాదు చేశారు.

ఈ పరిస్థితిని వివరిస్తూ ఇంతువల్ల చిన్న రైతులు ఆందోళన చెందుతున్నారని ఆహార శాఖామంత్రి శ్రీ వి. బి. రాజు, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి గారలకు నేడు సమర్పించిన విజ్ఞప్తి పత్రాలలో ఆయన పేర్కొన్నారు.

రైతులు తమ స్వంత అవసరాల నిమిత్తం పైకితీసుకొన్న, బండ్లపైన, తులపైన ధాన్యం, బిత్తుం మూటలు తీసుకొని వెడుతూంటే కూడా వారిని అడ్డగించి ''అక్రమంగా వాటిని స్వాధీనం చేసుకొంటున్నారు'' అని కూడ శ్రీ సూర్యనారాయణమూర్తి ఆరోపించారు.

ఈ విషయాన్ని గూర్చి పౌరసరఫరాల కమిషనర్ శ్రీ జె. పి. ఎల్. గ్రేస్ తదితర అధికారులతో సంప్రదించితిమి అదేశాలు ప్రభుత్వం యిచ్చేవరకు ధాన్యసేకరణ నిలువుదల చేయుమని జిల్లా అధికారులకు ఉత్తర్వు చేయగలమని మంత్రులు తిరువూరు తమకు హామీని ఇచ్చారని ఆయన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

—:o:—

హైదరాబాదులో పెనుగాలి. వర్షం

మురుగు కాలువలో బాలుని మునక

హైదరాబాదు, మార్చి 27 : ఈ మధ్యాహ్నం నగరంలో పెనుగాలితో పాటు వడగండ్ల వాన కురుస్తున్న సమయంలో మూడేళ్ల వయస్సుగల బాలుడొకడు, మురుగు కాలువలో పడి, మునిగిపోయాడు.

పెనుగాలి మూలంగా నగరంలో చాలా చోట్ల చెట్లు కూలిపోయాయి. ఢిల్లీ నుంచి బెంగుళూరు వెళ్లే కారవిల్లీ విమానం జేగం పేట విమానాశ్రయంలో దిగలేదు. అయితే అది బెంగుళూరు నుంచి తిరువనంతపురంలో మాత్రం దిగింది

ఉత్పత్తి పెంపుదల లక్ష్యంగా కొత్తబడ్జెట్

రాజ్యసభలో మొరార్జీ ప్రకటన : రక్షణ వ్యయం తగ్గించే వీలులేదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 28 :

ఉత్పత్తిని అధికం చేసే దృష్టితో కొత్త కేంద్ర బడ్జెట్ రూపొందుతుందని, ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు రాజ్య సభలో చెప్పారు 'దేశ సమగ్రతకు అత్యంత ప్రాధాన్యం ఉన్నందువల్ల వచ్చే ఏడాది రక్షణ బడ్జెట్ (969 కోట్లు) తగ్గించే వీలు లేదని ఆయన ప్రకటించారు.

వచ్చే బడ్జెట్‌లో లోటుదారీ ఫైనాన్సింగ్ లేకుండా చూసేందుకు ప్రభుత్వం శాయశక్తులా కృషి చేయగలదని ఆయన తెలిపారు. మే నెలలో జరిగే పార్లమెంటు సమావేశంలో ఈ బడ్జెట్ ప్రవేశపెట్టబడుతుంది.

మధ్యంతర బడ్జెట్‌పై జరిగిన చర్చకు 40 నిముషాలపాటు యిచ్చిన సమాధానంలో శ్రీ దేశాయ్, శ్రీ భూపేష్‌గుప్తా ముఖ్యులను గురించే ప్రధానంగా చర్చించారు. బ్యాంకులను జాతీయం చేయాలని, 'ధనికు'లపై గట్టి దెబ్బ తీయాలని శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు.

బ్యాంకుల జాతీయీకరణవల్ల సమస్యలు తీరితాయని తమకు గట్టి విశ్వాసం కలుగుతే ఆ చర్య తీసుకొనటానికి తాము వెనుదీయబోమని శ్రీ మొరార్జీ దేశాయ్ అన్నారు. జాతీయీకరణ అనేది ఒక పరికరం వంటిదని చెబుతూ, ఈ భూమిమీద వున్న ప్రతిదాన్ని జాతీయం చేయాలన్న వాదనలో ఈ ప్రభుత్వానికి విశ్వాసం లేదని శ్రీ దేశాయ్ అన్నారు.

శ్రీ భూపేష్‌గుప్తా పరిభాషలో 'పెట్టుబడిదారులైన' వారినుంచి ప్రభుత్వం ఏవిధాన్నీ తీసుకోవటం లేదనటం నిజంకాదనీ, వారిమీద మోపిన భారాలు శ్రీ గుప్తాకు తెలుసునని దేశానికి ప్రయోజనం కలిగేటట్లయితే వారి మీద మరిన్ని బరువులు మోపడానికి తాము వెనుదీయబోమని శ్రీ మొరార్జీ చెప్పారు.

ధరల పరిస్థితి, ఆర్థిక వ్యవస్థ పరిస్థితి ఎట్లు తమ ఆందోళనకు ప్రకటిస్తూ, ధరల పెరుగుదలను అదుపుచేయడానికి ఉత్పత్తిని పెంచడమే అత్యుత్తమ మార్గమనీ, అయితే యిది కొంత కాలం పడుతుందనీ ఆర్థికమంత్రి పేర్కొన్నారు.

నాలుగవ ప్రణాళిక విషయం ప్రస్తావిస్తూ, ప్రణాళిక పెద్దదిగా ఉండాలా, చిన్నదిగా ఉండాలా అన్నది సమస్య కాదనీ, ఏవం తయారు చేసుకొనగల వనరులకు అనుగుణంగా ప్రణాళిక ఉండాలని ఉపప్రధాని అన్నారు.

ప్రణాళికాబద్ధమైన ప్రగతి సాధనకు ప్రభుత్వం కట్టుబడివున్నప్పటికీ, ఆ పద్ధతిని గురించి కొంచెం ఆగి ఆలోచించవలసిన సమయం రావచ్చునని, అదే తాలిస్తుంది చేయగోరుతున్నానని శ్రీ మొరార్జీ చెప్పారు.

ప్రణాళికాపద్ధతి మరింత సమర్థంగా పని చేసేందుకు ఆ పద్ధతిని 'పునఃపరిశీలన' జరుపవలసిన అవసరం కలదని ఆర్థికమంత్రి అన్నారు. ఈ దృష్టిలోనే ప్రణాళిక సంఘాన్ని పునర్వ్యవస్థీకరించే విషయాన్ని పరిశీలించడం జరుగుతున్నదన్నారు.

తక్షణబడ్జెట్ త్యాంపు పిలుపేనని ప్రకటిస్తూ, చైనా, పాకిస్తాన్‌లతో వున్న వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని భారత్ కోరుతున్నదనీ, అయితే అలాంటి సంప్రదింపులు జరపాలన్న వాంఛ ఆ రెండు దేశాలు కూడా ప్రదర్శించవలసివున్నదనీ, శ్రీ దేశాయ్ చెప్పారు. అవసరమైతే రక్షణ కోశం మరింత డబ్బు సమకూర్చవలసివున్నదన్నారు.

రాష్ట్రప్రభుత్వాలు తమ వన్నులలో కొన్నింటిని రద్దుపరచాలని భావించినట్లయితే అలా వన్నులనుతీసివేయటంవల్ల కలిగేనష్టాన్ని కేంద్రం భర్తీ చేయుతాలదని ఆర్థికమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రాలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొనవలసివున్నదనీ, మరికొన్ని సోర్స్‌ద్రవ్యాలు తీసుకొనవచ్చునని భావించారాని ఆయన అన్నారు.

'అమెరికాకు లొంగుబాటు చూపే' విధానాలకు వ్యతిరేకత చెప్పాలని, శ్రీ అశోక్‌మెహతాను మంత్రివర్గంనుంచి తొలగించాలనీ శ్రీ భూపేష్‌గుప్తా కోరారు.

కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడినందువల్ల పోర్‌ద్రవ్యాల విషయంలో కొత్త విధానాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని శ్రీ గుప్తా శ్రీ జి. మురహరి (ఎస్. ఎస్. పి.) ఆరోపించారు.

వియత్నాం సమస్య:

థాంట్ కొత్తపథకానికి అమెరికా ఆమోదం

సమితి కార్యాలయం, మార్చి 23 : ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఊథాంట్, వియత్నాంలో శాంతికై ప్రతిపాదించిన కొత్త పథకాన్ని తాము ఆమోదించినట్లు అమెరికా నేడు ప్రకటించింది. వియత్నాం యుద్ధానికి చెందిన ఉత్తర వర్గాలవారు ప్రస్తుతం ఎప్పుడు వున్నారో అక్కడ వుండిపోయి శాంతి సంభాషణలకు ఉపక్రమించాలనే ఊథాంట్ చేసిన కొత్త ప్రతిపాదనలోని మొదటి అంశం

పత్రికా విలేకరులసమావేశంలో ఊథాంట్ తను కొత్త ప్రతిపాదనలను వివరిస్తూ యుద్ధం ఆ విధంగా నిలువుదల అయిన పిదప ప్రాథమికమైన చర్చలు జరగాలని, ఆ తర్వాత జెనీవా సమావేశాన్ని తిరిగి ఏర్పాటు చేయాలనీ తాము మార్చి 14 వ తేదీన యుద్ధానికి సంబంధించిన పక్షాలకు లిఖిత పూర్వకంగా పంపిన ప్రతిపాదనల్లో పేర్కొన్నామని చెప్పారు.

తమ ప్రతిపాదనలపై కొందరి అభిప్రాయాలు తెలియవచ్చినవనీ అయితే వాటిని గోప్యంగానే ఉంచాలని తాము భావిస్తున్నామని ఆయన అన్నారు.

అమెరికా గనుక బాంబుల దాడిని విరమించివేస్తుంటే, ఆ తర్వాత కొద్ది వారాల్లో ఉత్తర వియత్నాంతో శాంతిసంభాషణలు ప్రారంభం కాగలవన్న తమ విశ్వాసాన్ని ఆయన పునరుద్ఘాటించారు.

వియత్నాం సమస్యవల్ల 'ఐక్యరాజ్య సమితి ఉక్కిరిబిక్కిరి కావటం, అలాగుకు అన్నిదేశాల మధ్య ఉన్న సహకారానికీ తీవ్రమైన విఘాతం కలుగటం జరుగుతుందని తాము భయపడుతున్నామని ఊథాంట్ అన్నారు.

సంఘర్షణ విస్తరణ కొనసాగుతూ పోయినట్లయితే యుద్ధం ప్రస్తుత పరిమితుల దాటి పోవడమే కాక, ప్రస్తుతం ఈ సంఘర్షణలతో నేరుగా సంబంధం లేనివారు కూడా రంగంలోకి రావటం జరుగుతుందన్న భయాన్ని కూడా ఆయన వ్యక్తం చేశారు.

సంఘర్షణకు సంబంధించిన విభిన్న పక్షాలు ఎక్కడివారక్కడ ఆగిపోయిన తర్వాత ఈ క్రింది విధంగా ప్రాథమిక సంభాషణలు జరుగవచ్చునని ఆయన అన్నారు.

1. అమెరికా, ఉత్తరవియత్నాంల మధ్య నేరుగా సంభాషణలు.

2. జనీవా మహాసభ సహాధ్యక్షదేశాలయిన బ్రిటన్, సోవియట్ యూనియన్‌లతో కలసి అమెరికా, ఉత్తరవియత్నాంల మధ్య నేరుగా సంభాషణలు.

3. అమెరికా ఉత్తరవియత్నాంల మధ్య నేరుగా జరిగే సంభాషణల సమావేశంలో అంతర్జాతీయ పర్యవేక్షక బృందానికి చెందిన భారత్, కెనడా, పోలెండ్ పాల్గొనటం.

4. ఉభయ ప్రభుత్వాల మధ్య నేరుగా జరిగే చర్చల్లో బ్రిటన్, రష్యాలు, భారత్, కెనడా, పోలెండ్‌లు పాల్గొనటం.

అడ్మిషన్‌లు శీఘ్రతరంచేసే కమిటీ

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఏర్పాటు

("ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 28 : 1967—68 నుంచి కళాశాలల్లో అడ్మిషన్‌లను త్వరగా పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉస్మానియా విశ్వవిద్యాలయం అకాడమిక్ కౌన్సిలు నిన్న సాయంకాలం సమావేశంలో ఒక కమిటీని నియమించింది.

ఉపాధ్యక్షులు డాక్టర్ డి. ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు.

వైద్య విభాగం (పేకల్టీ) డీన్, డాక్టర్ డి. కె. నాయక్, వైద్య కళాశాలలో అడ్మిషన్ల భాగు అనేవారు సంబంధిత ప్రభుత్వానికి కాదు, అనిఅన్నారు. చికిత్స సంబంధం కాని విషయాలలో (థాన్— క్లినికల్) పి. హెచ్ డి. కోర్సులను ఏర్పాటు చేయాలని మెడికల్ కౌన్సిలు సిఫార్సు చేసిందని కూడా, ఆయన పేర్కొన్నారు.

ఏలూరు రెడ్‌క్రాస్

ఏలూరు, మార్చి 19: నిన్న జరిగిన జిల్లా రెడ్‌క్రాస్ సంఘ కార్యవర్గ సమావేశంలో సంఘ నిధుల నిమిత్తం మే నెలలో నాటక ప్రదర్శనమొకటి ఏర్పాటు చేయడానికి నిశ్చయించబడింది.



సంక్లిష్టమైన సమాచారం వ్యాపారానికీ, ఇంజనీరింగుకి సైన్స్ పద్ధతి. ఏఇఐ-ఇండియా నిర్వహణ పద్ధతి 65 దేశాలలోని 95,000 మంది ఉన్న అంతర్జాతీయ వ్యవస్థలో ఒక భాగమైన ఈ రెండు అంశాలనూ సమన్వయపరుస్తుంది.

భారత దేశంలో ఏఇఐ యొక్క అభివృద్ధివిధానానికి ప్రపంచ విస్తృతమైన కార్యకలాపాలు ఎలా దోహదం చేస్తాయి:

"బ్రహ్మాండమైన అభివృద్ధి మరియు అమ్మకం ఉప్పొంగులో ఏఇఐ-ఇండియా వారు గొప్ప ముందంజవేసే అంశం పద్ధతిదన్నారు మరల మూల సంస్థ యొక్క అంతర్జాతీయ కార్యకలాపాలద్వారా లభించే పరిశోధన సాంకేతిక అవకాశాలు, వ్యాప్తిలోని ప్రత్యేకతలవల్ల మేము ఉపయోగాన్ని పొందుతాము" అంటారు ఏఇఐ-ఇండియా మేనేజింగ్ డైరెక్టర్.

ఈ సంస్థలోని అదర్శాలు సులభమైనవి: వచ్చే మూడు సంవత్సరాలలో అమ్మకపు మొత్తాలను 125 శాతం పెంపొందింపజేయటానికి అనగా ప్రస్తుతం వున్న వ్యాపారం రెండింతలకు పైబడుతుంది. అమ్మకాన్ని చేరుకోడానికి దేశీయమైన ఉత్పత్తిని పెంచటం మరియు ఈ రెండు అదర్శాలలో ఏఇఐ-ఇండియా అంతర్జాతీయ వ్యవస్థ ప్రపంచ వ్యాప్తమైన కార్యకలాపాలద్వారా గొప్ప ఉపయోగాలను పొందిస్తుంది.

ఏఇఐ అంతర్జాతీయ సంస్థ ప్రపంచమంతటా వ్యాపారంలో నిండుగున్నది. మూడు దేశాలలో పైగా ఏఇఐ ఉత్పత్తుల విక్రయించబడుతున్నాయి. ప్రారంభంలో మొత్తం అభివృద్ధి అభివృద్ధిలో ఎగుమతులు ఆసక్తిదాయకమైన ప్రధానభాగం అవుతాయి. విస్తృతంగా నెలకొల్పబడియున్న మూల సంస్థయొక్క అంతర్జాతీయ వ్యాపార ప్రతినిధులు ఏఇఐ-ఇండియా ఉత్పత్తులు ఎక్కడెక్కడ అవసరమవుతాయో దోహదం చేస్తున్నారు.

ఏఇఐ, అంతర్జాతీయంగా బ్రహ్మాండమైన ఎలక్ట్రికల్ నిర్మాణం. కీర్తి ప్రతిష్టలు బ్రిటిష్ థామసన్ హౌస్టన్, మెట్రో పాలిటన్ విక్కర్స్, సీమెన్స్ బ్రదర్స్, ఎడిత్వాన్, హెచ్ లేస్, ఫెడ్రాసన్-పైలిన్, హాట్ పాయింట్, బ్లాక్ కంపెనీలు సాధించిన ఘనతలపై ఆధారపడి ఉన్నాయి. ఇవి ఇంజనీర్లకు చిరపరిచితమ



శ్రీశైలంలో నూతనంగా నిర్మించిన శ్రీ శంకర మంటపానికి కుంభాభిషేకం, శ్రీ ఆదిశంకర భగవత్పాదుల విగ్రహ ప్రతిష్ఠ ఈ నెల 22 వ తేదీన జరిగింది. ఆ సందర్భంలో తీసిన ఈ ఫొటోలో శిష్యబృందంతో వున్న శ్రీ శంకరాచార్యులవారిని, నూతన మంటపాన్ని చూడవచ్చు.

మద్రాసు మాజీ ప్రభుత్వంచే కొన్ని రహస్యపత్రాలు ధ్వంసం

శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

మద్రాసు, మార్చి 29 :

వెనుకటి ప్రభుత్వ ఉత్తర్వులపై హిందీ వ్యతిరేకోద్యమానికి సంబంధించిన కొన్ని రహస్య పత్రాలు ధ్వంసం చేయబడినవనీ, అయితే దేశీయాంగ శాఖకు ఎలాంటి ఫైళ్ళను తరలించటం జరగలేదనీ ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై నేడు మద్రాసు శాసనసభలో తెలియజేశారు

డా. హెచ్. వి. హాండే (స్వతంత్రపార్టీ) అడిగిన ఒక స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానంగా శ్రీ అన్నాదురై ఈ విషయం చెప్పారు.

ధ్వంసం చేయబడిన ఫైళ్ళు జాబితా "సమర్థవంతగా" తీర్చవలెనని" నని ముఖ్యమంత్రి అన్నారు. పబ్లిక్‌వర్క్స్ మంత్రి శ్రీ ఎం. కరుణానిధి నిర్బంధానికి సంబంధించిన ఫైళ్ళు కూడా ఇందులో ఉన్నాయి. కొన్ని ఫైళ్ళ వివరాలను సభవారికి ముఖ్యమంత్రి చదివి వినిపించారు.

ధ్వంసం చేయబడిన ఫైళ్లలోని వివరాలను కనుగొనేందుకు, ఆయా అధికారులను రప్పించి, సవివరంగా దర్యాప్తు జరుపవలసిందని డా. హాండే ముఖ్యమంత్రికి సూచించారు.

"అనుకూలదృష్టిలో ఈ సూచనను పరిశీలించగలనా"ని ఆయన దట శ్రీ అన్నాదురై తెల్పారు.

తనకు తోచిన ఫైలును ధ్వంసం చేసేందుకు మాజీ ముఖ్యమంత్రికి రాజ్యాంగరీత్యా హక్కు కలదంటూ, ఒక కాంగ్రెస్ సభ్యుడు చేసిన వ్యాఖ్యతో తాముపూర్తిగా ఏకీభవిస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

అయితే "ప్రతిమంత్రికి ఇలాంటి హక్కు ఇచ్చినట్లయితే సచివాలయానికి వస్తేండడ:గుల పొడవు, పది అడుగుల వెడల్పు గల గది సరిపోతుంది" అని ఆయన పేర్కొన్నారు.

పలువురు సి. ఎం. కె. సభ్యులు, మాజీ ముఖ్యమంత్రి చర్య చట్ట విరుద్ధమైనదని అభివర్ణిస్తూ ప్రభుత్వం ఆయనపై ఎలాంటి చర్య తీసుకోదలచిందో తెలుసుకోగోరుతున్నామన్నారు.

ఈ విషయంలో చట్టరీత్యా ఎలాంటి చర్య తెలుసుకోవచ్చునో తమకు తెలియదనీ, ఇదంతా "సహజసీయమైన" విషయమనీ శ్రీ అన్నాదురై అన్నారు.

"హిందీ వ్యతిరేకోద్యమానికి సంబంధించిన ఏ రికార్డులను ఉంచనవసరం లేదు. పోలీసు శాఖవద్ద ఉన్న రికార్డులకు కూడా ఇది వర్తిస్తుంది" అని ఫిబ్రవరి 24వ తేదీన లిఖిత పూర్వకంగా జారీ చేయబడిన ఉత్తర్వు పేర్కొన్నదని, ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఫైళ్లను ధ్వంసం చేసే హక్కు మాజీ ముఖ్యమంత్రికి రాజ్యాంగరీత్యా కలదని, ముఖ్యమంత్రి అంగీకరించి ఉండటంధృష్ట్యా ఆయన తీసుకున్న చర్య ఔచిత్యాన్ని గూర్చి సభవారు చర్చించడం సబబేనా అని ఒక కాంగ్రెసు సభ్యుడు అడిగారు.

శ్రీ అన్నాదురై : మనం కొంత ఉదారంగా వద్ద (ప్రయోగం (రాజ్యాంగరీత్యాహక్కు) చేస్తున్నాం. నిజానికి రాజ్యాంగంలో ఇందుకు అనుకూలంగా గాని, ప్రతికూలంగా గాని, ఎలాంటి ఏర్పాటులేదు."

గల్లంతుఅయిన ఫైళ్లనుగూర్చి ఆరువ అలో కొందుగోళ్లకు చేసిన అప్పులపై పట్టి, మన్న దర్యాప్తు, ఫలితాలను తెల్పుతూ సభ విడి భాగాల ఖరీదు, భీమా ఈ నష్టానికి వారికి ప్రభుత్వం ఒక నివేదిక అందజేస్తుందా? అని డా. హాండే అడిగారు.

ముఖ్యమంత్రి : చేయవలసింది చేస్తాను.

వెనుకటి మంత్రివర్గం వెళ్లిపోయే ముందు జారీచేసిన ఉత్తర్వులను పునఃపరిశీలించాలని ప్రభుత్వం సంకల్పించిందా? అని కూడా డా. హాండే అడిగారు.

శ్రీ అన్నాదురై ఇందుకు ప్రత్యుత్తర మిస్తూ, ఉద్యోగుల బదలీకి, తదితర విషయాలకు సంబంధించి కొన్ని ఉత్తర్వులు "హడావిడిగా" జారీచేయబడినవని, వాటిలో చాలావరకూ ప్రస్తుత ప్రభుత్వం చేత ఆమోదముద్ర వేయించుకునేందుకు వచ్చినవని, ఇలాంటిపద్ధతికి స్వస్తిచెప్పాలని తాము అంటూ వచ్చామనికూడా ఆయన తెల్పారు.

—:o:—

పార్లమెంటులోని ప్రతిపక్షాలు

ఎస్. ఎస్. పి. సూచనకు స్వతంత్రపార్టీ తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 29 : పార్లమెంటులోని అన్ని ప్రతిపక్షాలతోఏర్పడే "బ్లాక్"లో తాను చేరలేనని స్వతంత్రపార్టీ వారు, ఇందుకోసం ప్రయత్నాలు చేస్తున్న సంయుక్త సోషలిస్టు పార్టీవారికి తెలియజేశారు. పార్టీ మౌలిక విధానాల రీత్యా ఇలా చేరికకు సిద్ధపడదని, అయితే "ప్రజాస్వామ్య విధానాన్ని" కోరే పక్షాలన్నీ ఒక "బ్లాకు"గా ఏర్పడే విషయమై చర్చించడానికి తాము సిద్ధంగా వున్నామని స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. మసానీ సంయుక్త సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ మధులిమాయేకు లేఖ వ్రాశారు.

ఐ. ఎ. సి. కి ఈ ఏడాది భారీ నష్టం రావచ్చు

లోక్‌సభలో పౌర విమానయానశాఖ మంత్రి డాక్టర్ కరన్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 23 : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో "గణనీయమైన" నష్టం సంభవించవచ్చునని ఇండియన్ ఎయిర్ లైన్స్ సంస్థ భావిస్తున్నట్లు, యాత్రిక సదుపాయాలు, పౌర విమానయానశాఖ మంత్రి డా. కరన్‌సింగ్ ఈ వేళ లోక్‌సభలో ధృవపరిచారు.

రూపాయి మారకం విలువ తగ్గింపు, విదేశాలలో కొదుగోళ్లకు చేసిన అప్పులపై పన్ను, పన్న దర్యాప్తు, ఫలితాలను తెల్పుతూ సభ విడి భాగాల ఖరీదు, భీమా ఈ నష్టానికి కొన్ని కారణాలని డా. కరన్‌సింగ్, శ్రీ ఇందర్ జీత్ గుప్త ఆడిగినప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు.

అంతేకాక ఆరు కారవెల్లే విమానాలను దృష్టిలో ఉంచుకుని ఐ. ఎ. సి. బడ్జెట్‌ను రూపొందించటం జరిగిందనీ, దరిమిలా వీటిలో ఒక విమానం నష్టం అయిందనీ, గనివల్లకూడా ఆ సంస్థ నష్టం పెరిగిందనీ వివరించారు.

జాపీరు ట్రిమ్యుఫ్ అవార్డు సమకూరించి, ఐ. ఎ. సి. సిబ్బంది జీతాలు పెంచడం జరిగిందనీ, తత్ఫలితంగా ఒకటిన్నర కోట్ల రూపాయల అదనపు ఖర్చు భరించవలసి వస్తోందని కూడా ఆయన చెప్పారు.

ఇవన్నీకూడా ఐ. ఎ. సి. నష్టానికి కారణాలయ్యాయని మంత్రి వివరించారు.

అంతకు ముందు డా. కరన్‌సింగ్, శ్రీ ఎస్. సి. సరంతా మరికొంతమంది ఇతరులు అడిగిన ప్రశ్నలకుసమాధానంచెబుతూ, రానున్న రెండేళ్ళలో ఐ.ఎ.సి.కి తొమ్మిది "ఆఫ్రో" విమానాలు లభ్యంకాగలవన్నారు. విమానసిద్ధాన సంస్థ ఆ విమానాలు అందజేయటంలో కొంతజాప్యం చేసిందని అంగీకరిస్తూ, ఆ సంస్థ ఇప్పుడు తన ఉత్పత్తిని చురుకుగా కొనసాగిస్తున్నదని తెలిపారు

నష్టమైన కారవెల్లె విమానం స్థానే మరొక కారవెల్లె విమానాన్ని కొనుగోలు చేయడానికి పారిస్‌లో మంతనాలు పూర్తి అయ్యాయనీ, ఇప్పుడున్న డకోటా విమానాలు లాభసాటిగా లేనందున వాటిస్థానే ఇతర రకాల విమానాలు సమకూర్చుకోడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ కూడా డా. కరన్ సింగ్ ప్రకటించారు.

డార్నియర్ విమానాలు బాగా గిరాకి ఉన్నవనీ, ఆ విషయం నరిగిలవలో ఉన్నదనీ డాక్టర్ కర్ణీసింగ్‌జీ ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

1966 సంవత్సరంలో మోడు ఎస్—27 విమానాలు సేకరించటం జరిగిందనీ, మరి కొన్నిటిని సేకరించే విషయం ఆలోచనలో ఉన్నదని కూడా తెలియజేశారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor : S Sambha Prasad, Phone : Vijayawada 5667, 5226.

అపీజే కంపెనీపై తీసుకోదగు చర్య

న్యాయశాఖతో సంప్రదిస్తున్నట్లు లోక్‌సభలో ఆహార మంత్రి హామీ

న్యూఢిల్లీ, మార్చి 28 : అపీజే వారి సమస్త వ్యవహారాలకు సంబంధించి తీసుకోదగు చర్యవిషయమై ఎలాంటి జాప్యంలేకుండా న్యాయశాఖతో సంప్రదించవలసిందని ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నేడు లోక్‌సభ సభ్యులకు హామీ ఇచ్చారు.

ప్రభుత్వం ఆ కంపెనీపైన, దానితాలూకు కొన్ని వ్యవహారాలతో సంబంధం కలదని ఆరోపించబడిన ప్రభుత్వోద్యోగులపైన చర్యతీసుకోవచ్చునని ఆయన తెల్పారు.

అపీజే కంపెనీ ప్రభుత్వాన్ని మోసం చేయడానికి ప్రయత్నించిందని పేర్కొంటూ, దానిపై ప్రభుత్వం చట్టరీత్యా తీసుకున్న చర్య ఏమిటని పరిశీలించారు ఇతరసభ్యులతో పాటు శ్రీ మధులిమాయే ప్రశ్నించారు. ఆ సంస్థతో ఎలాంటి లావాదేవీలు పెట్టుకోరాదని ప్రభుత్వశాఖ లన్నిటికీ సలహా ఇవ్వబడిందా ? అని కూడా ఆయన అడిగారు.

ఈ విషయాన్ని యావత్తూ కేంద్ర నేర పరిశోధనా విభాగానికి విడిచిపెడతారా ? అని శ్రీ ఎస్. ఎం. బెనర్జీ ప్రశ్నించారు.

శ్రీ జగ్జీవన్‌రామ్ ఇందుకు ప్రత్యుత్తర మిస్తూ, ఈ విషయాన్ని కేంద్ర నేరపరిశోధన విభాగానికి నివేదించవలసిన అవసరం లేదన్నారు. ఆ కంపెనీపై చట్టరీత్యా చర్య ఏదైనా తీసుకోవాలా, ఉద్యోగులపై డిపార్ట్‌మెంటల్‌చర్య అవసరమా? అన్నదే తేలవలసిన అంశమని వివరించారు.

నిజాన్ని యావద్దేశం తెలుసుకోగలిగేందుకు, ఆ కంపెనీ వ్యవహారాలకు సంబంధించిన పత్రాలను సభవారిముందు ఉంచుతారా ? అని శ్రీ లిమాయే అడిగారు.

శ్రీ జగ్జీవన్‌రామ్ ఈ ప్రశ్నకు సమాధానం చెబుతూ, తాము ఆ విషయాన్నియావత్తు పరిశీలించామనీ, దానిని సమగ్రంగా తరచి చూచి, తగుచర్య తీసుకొనటం అవసరమని భావిస్తున్నామనీ అన్నారు. "ఎలాంటిచర్య తీసుకోవాలో మనం తెలుసుకోగలిగేందుకు నేను ఆ విషయాన్ని న్యాయశాఖకు నివేదిస్తున్నాను. వారు డిపార్ట్‌మెంటల్‌గానైనా లేక మరొక స్థాయిలోగానిదానిని పరిశీలిస్తారు" అని కూడా తెల్పారు.

ఆ కంపెనీని "అవాంఛనీయమైన కంపెనీల జాబితా" చేర్చారా అని శ్రీ ఎస్. ఎన్. ద్వివేది అడిగిన ప్రశ్నకు శ్రీ జగ్జీవన్‌రామ్ ప్రత్యుత్తర మిస్తూ, ఆ కంపెనీ, తన అనుబంధ సంస్థలలో ఒకదాని వ్యవహారాలను హైకోర్టుకు తీసుకు వెళ్లిందనీ, త్వరలో తాము పరిశీలించగలమనీ చెప్పారు.

శ్రీ హేమ్‌బారువా మాట్లాడుతూ, అపీజే కంపెనీ ప్రభుత్వాన్ని మోసగించి, సువిశాలమైన పారిశ్రామిక సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నదనీ, భారత వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న పాకిస్తానీయులకు ఆశ్రయం ఇస్తున్నదనీ అన్నారు. ఆ కంపెనీ వ్యవహారాలను గూర్చి దర్యాప్తు జరపడానికి ఒక విచారణ సంఘాన్ని వేసేందుకు సంసిద్ధంగా ఉన్నారా అని ఉపప్రధానమంత్రినాయన ప్రశ్నించారు. కాంగ్రెసుపార్టీకి ఆ కంపెనీ రు. 20 లక్షలు విరాళం ఇచ్చిందంటూ వెలువడిన వార్త ఎంతవరకు నిజమో తెలుసుకోగోరుతున్నామని కూడా ఆయన అన్నారు.

సభ్యుడు తమకు సమాచారం అందజేసినట్లయితే తప్పకుండా దర్యాప్తు జరిపించగలమని శ్రీ మొరార్జీ దేశాయ్ తెలియజేశారు.

ఆర్థిక సమృద్ధి :

కొత్త పద్ధతులు

మంత్రి రఘునాథరెడ్డి సూచన

కాన్పూరు, మార్చి 28 : పారిశ్రామిక వేత్తలు, కార్మికులు, ప్రభుత్వం కలిసికట్టుగా కృషిచేసి, అట్టి సంపూర్ణమైన ప్రయత్నం ద్వారా భారత్ ఆర్థిక స్వయంసమృద్ధిలక్ష్యాన్ని చేరుకొనుటకు వీలుగా ఉత్పాదనశక్తిని పెంచాలని కేంద్ర పారిశ్రామికాభివృద్ధి, కంపెనీ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ రఘునాథ రెడ్డి నేడిక్కడ ఉద్బోధించారు.

పారిశ్రామిక నిర్వహణ, పారిశ్రామిక సంబంధాలపై జాతీయ మహాసభకు ప్రారంభం చేస్తూ శ్రీ రెడ్డి మన ఆర్థికాభివృద్ధి ఉత్పాదన రేటుపై ఆధారపడి వున్నదనీ, అభివృద్ధిచెందిన యితరదేశాల ఆర్థికాభివృద్ధి, సంపదలకు ఆ దేశాల ఉత్పాదన స్తోమతే ఆధారం అనీ అన్నారు.

కార్మికులు, యజమానులు, ప్రభుత్వం, సహకారసంస్థలూ అంటరి భృక్సుతాలు, పైఖరులలో నూతనంగా మార్పులు రావటంపై ఉత్పాదన కృషి విజయవంతం కావటం ఆధారపడి వుంటుందని శ్రీ రెడ్డి అన్నారు.

మేలయిన పద్ధతులను, అత్యుత్తమమైన సాంకేతిక విధానాలనుఅనుసరించడంపైనకూడా ఆధారపడి వుంటుందని అన్నారు.

అంగబలంతోపాటు అన్నివిధాలైన ఉత్పత్తి సాధనాలను పూర్తిసామర్థ్యంమేరకు వినియోగించుకోవటానికి ప్రధానమైన అవకాశం, బాధ్యత పరిశ్రమల నిర్వాహకవర్గంపై వున్నదనీ, సరియైన ఆర్థిక ఫలితాలు రాకపోతే అందుకు నిర్వాహకులదీ, పెట్టుబడిదారులదీ లోపం అని అనవలసి వుంటుందని శ్రీ రఘునాథ రెడ్డి అన్నారు.

టంగుటూరు పంచాయితీ — టెండరు నోటీసు

కనుమజిల్లా ప్రకాశంజిల్లా టంగుటూరు పంచాయితీలో ఈ దిగువ పనులు చేయుటకు 8—4—67 తేదీ సాయంత్రము 4 గంటలవరకు పంచాయతీ అధ్యక్షునికి సీలు వేసిన టెండర్లు అందుకొనబడును. అదే సాయంత్రము 5 గంటలకు హాజరులో వున్న టెండరుదార్ల యెదుట టెండర్లు తెరువబడును. వివరములు ఆఫీసు వేళలలో పొందవచ్చును.

పనివివరము	ఎస్టిమేటు	ధరావతు
1. పసిరపోవలో పొంగిన రిపేరు చేయుట	1640—00	80—00
2. తిరుమలరెడ్డి ఇంటినుండి భూపాలరెడ్డి యింటివరకు గేదిరాయి వేయుట.	1200—00	60—00
3. బి. రామిరెడ్డి యింటినుండి బావివరకు బండ చప్పుడు వేయుట.	1340—00	65—00
4. చిన్నముదియం కొండారెడ్డి యింటినుండి కోనేటి రామయ్య యింటివరకు బండ చప్పుడు వేయుట.	850—00	45—00

టంగుటూరు, 25—3—67.

(సం) డి. రామభూపాల రెడ్డి.
సర్పంచ్, టంగుటూరు పంచాయతీ.

హిమాచల్ ప్రదేశ్ ఉపసభాపతి

సిమ్లా, మార్చి 29—హిమాచల్ శాసనసభ ఉపసభాపతిగా శ్రీ అమీన్‌చంద్ (కాంగ్రెస్) నేడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మైసూరు ఉపసభాపతి

బెంగుళూరు, మార్చి 28—మైసూరు శాసనసభ ఉపసభాపతిగా శ్రీ డి. మంజునాథ్ నేడు ఎన్నికైనారు. స్వతంత్ర అభ్యర్థి శ్రీ శరన్‌గౌడ పేరునుసభవారు ముందుగా నిరాకరించారు.

భారతదేశములోని అన్ని ప్రధాన కేంద్రములలో
రేపే
ఉదయం ఆటతో ప్రారంభం !
రాజ్‌భాస్లా సమర్పించు
అనిత
(వూర్తి ఎస్ట్‌మన్ కలర్)
శ్రీ మారుతి .... విజయవాడ
శ్రీ విజయ .... రాజమండ్రి
— శ్రీ వెంకట రమణ రిలీజ
SUVARNA